

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

రాజకీయ ముసుగులో రాష్ట్రాభివృద్ధికి అడ్డుతగులుతున్న దుష్టశక్తులను వదిలిపెట్టేది లేదు. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటాం. ఆడబిడ్డల జోలికి వస్తే ఊరుకునేది లేదు. రౌడీయిజం చేస్తే సహించేది లేదు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం.

-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



డిసెంబరునాటికి లక్ష ఇళ్లు పూర్తి: కొలుసు

10





7

## 59మందితో సెకెండ్ లిస్ట్

- నైతిక విలువల సలహాదారుగా చాగంటి
- మైనారిటీ అఫైర్స్ సలహాదారుగా షరీఫ్
- అడ్వైజర్లు ఇద్దరికీ కేబినెట్ హోదా..
- స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్‌కు పట్టాభి
- ఏపీ కల్చరల్ మిషన్‌కు తేజస్వి..

ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం మరోసారి పెద్దసంఖ్యలో నామినేటెడ్ పదవులను భర్తీ చేసింది. తొలి జాబితాలో ఆర్టీసీ, పౌరసరఫరాలు, ఏపీఐఐసీ, వక్ఫ్‌బోర్డువంటి 20 కీలక కార్పొరేషన్లకు చైర్మన్లతోపాటు ఆర్టీసీకి వైస్ చైర్మన్‌నూ నియమించింది. తాజాగా వివిధ సామాజిక వర్గాల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తున్నట్టు ప్రకటించింది.





2

## నవ్యావిష్కరణలతోనే సంపద సృష్టి

- అప్పుడే.. పేదరిక నిర్మూలన, సంక్షేమ సుస్థిరత
- పర్యాటకం నుంచి రవాణా వరకూ.. 'సీ ప్లేన్'
- విప్లవాత్మక ఆలోచనలకు ఇదే తొలి సంకేతం
- సీ-ప్లేన్ ప్రయాణం అద్భుత అనుభూతినిస్తుంది
- పర్యాటక అభివృద్ధితో లక్షలాది మందికి ఉపాధి
- కష్టాలు అధిగమించి.. ఏపీ బ్రాండ్‌కు పూర్వవైభవం
- రాష్ట్రాన్ని నెం.1గా నిలబెట్టేవరకూ నిద్రపోము
- పీపీపీ విధానంలో.. ప్రగతి మార్గాలు లెక్కలేనన్ని..
- టెక్నాలజీని వాడుకుంటే భవిష్యత్ బంగారమే..
- డీప్ టెక్నాలజీతో ప్రపంచానికే సేవలందించొచ్చు
- సీ-ప్లేన్ డెమో లాంచ్‌లో సీఎం చంద్రబాబు వెల్లడి

ఆవిష్కరణలతోనే సంపద సృష్టి సాధ్యమని, తద్వారా పేదరిక నిర్మూలన, సంక్షేమ పథకాల సుస్థిరత వీలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీ-ప్లేన్ సౌకర్యంతో రవాణాతోపాటు పర్యాటక రంగంలోనూ విప్లవాత్మక మార్పులతో అభివృద్ధి సాధించగలుగుతామన్నారు. ఎన్ని కష్టాలున్నా రాష్ట్రాన్ని నెం. 1గా నిలబెట్టే వరకు నిద్రపోకుండా పనిచేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు.



### శ్రీశైలం.. పర్యాటక అద్భుతం

బ్యారేజీ టు శ్రీశైలానికి సీ ప్లేన్ జర్నీ.. గొప్ప అనుభూతి

4

### గన్నవరానికి కూచిపూడి థీమ్

ఎయిర్‌పోర్టు విస్తరణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష

5



8

ఓర్వకల్లు డ్రోన్ హబ్‌కు

### 300 ఎకరాలు

స్థలం పరిశీలించిన కార్పొరేషన్ ఎండి

8

రోడ్డు ప్రమాదాలపై

### బాధ్యత లేకుంటే ఎలా?

పోలీసులకు నిర్లక్ష్యం తగదన్న డిప్యూటీ సీఎం

12

ఇండస్ట్రియల్ హబ్‌గా

### మచిలీపట్నం

ఎంఎస్‌ఎంఈ వర్క్‌షాప్‌లో కొల్లు

మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడేవారిని ఉపేక్షించవద్దు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపండి. గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరం. అందుకు మనవంతు ముందడుగు వేయాలి. డీజీపీ కార్యాలయం, జిల్లాల పోలీసు స్టేషన్లలో సోషల్ మీడియా సెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. జిల్లాలలో ప్రజలను సీసీల పరిధిలోకి తెచ్చేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలి. బాధితులు, కుటుంబాలకు ధైర్యమిచ్చేలా మన పోలీస్ చర్యలు ఉండాలి.

-పోలీస్‌కు హోంమంత్రి అనిత పిలుపు



11

### సోషల్ మీడియా ఉన్మాదులపై ఉక్కుపాదం

హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరిక



9

### సమస్యలపై పోటెత్తిన బాధితులు

తమకు న్యాయం చేయాలంటూ విన్నపాలు అర్జీలు స్వీకరించిన నేతలు..

చైతన్యరథం

# నవ్యావిష్కరణతోనే సంపద సృష్టి



- అప్పుడే.. పేదరిక నిర్మూలన, సంక్షేమ సుస్థిరత సాధ్యం
- పర్యటకం నుంచి రవాణా వరకూ.. 'సీ ప్లేన్'
- విప్లవాత్మక ఆలోచనలకు ఇదే తొలి సంకేతం
- సీ-ప్లేన్ ప్రయాణం అద్భుత అనుభూతినిస్తుంది
- పర్యాటక అభివృద్ధితో లక్షలాది మందికి ఉపాధి
- కష్టాలు అధిగమించి.. ఏపీ బ్రాండ్‌కు పూర్వవైభవం
- రాష్ట్రాన్ని నెం.1గా నిలబెట్టేవరకూ నిద్రపోము
- పీపీపీ విధానంలో.. ప్రగతి మార్గాలు లెక్కలేనన్ని..
- నాలెడ్జ్ ఎకానమీలో మరిన్ని పెను మార్పులకు ఛాన్స్
- వచ్చే రోజుల్లో యువత స్మార్ట్‌వర్క్‌కే ప్రాధాన్యత
- టెక్నాలజీని వాడుకుంటే భవిష్యత్ బంగారమే..
- డీప్ టెక్నాలజీతో ప్రపంచానికే సేవలందించొచ్చు
- సీ-ప్లేన్ డెమో లాంచ్‌లో సీఎం చంద్రబాబు వెల్లడి

విజయవాడ (చైతన్య రథం): నవ ఆవిష్కరణలతోనే సంపద సృష్టి సాధ్యమని, తద్వారా పేదరిక నిర్మూలన, సంక్షేమ పథకాల సుస్థిరత వీలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీ-ప్లేన్ సౌకర్యంతో రవాణాతోపాటు పర్యాటక రంగంలోనూ విప్లవాత్మక మార్పులతో అభివృద్ధి సాధించగలుగుతామన్నారు. ఎన్ని కష్టాలున్నా రాష్ట్రాన్ని నెం.1గా నిలబెట్టే వరకు నిద్రపోకుండా పనిచేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. వీలైనంత త్వరగా అనుకున్న ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. 'నాలుగోసారి ముఖ్యమంత్రి పదవిలో ఉన్నాను. మూడుసార్లూ ఎప్పుడూ ఇంత కష్టమనిపించలేదు. ఈసారి మాత్రం విధ్వంస వ్యవస్థను బాగుచేయడానికి శ్రమిస్తూనే ఉన్నాం. సమస్యలను అధిగమిస్తూ.. పరిపాలనను గాడిలో పెట్టే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శనివారం విజయవాడ పున్నమి ఘాట్ వద్ద సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

## కేంద్రం సహకారం.. స్వయంకృషితో..

'ఆంధ్రప్రదేశ్ అంటే నిన్నటి వరకు అవహేళనగా చూసేవారు. రోడ్లన్నీ గుంతలమయం. పట్టణాలన్నీ చెత్త అంటూ హేళనచేసే పరిస్థితి ఉండేది. ఇలాంటి పరిస్థితుల్ని చక్కదిద్ది ఏపీని మళ్లీ నెం.1గా నిలిపే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్రంలోని యువతకు, మేధావులకు ప్రామిస్ చేస్తున్నా. చరిత్రలో ఎప్పుడూలేని విధంగా 93శాతం స్ట్రైకింగ్ రేటుతో గెలిపించారు. రాష్ట్రాన్ని నిలబెట్టినందుకు అందరికీ ధన్యవాదాలు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తీసుకొస్తున్నాం. దీనికి కొంత సమయం పడుతుంది. కేంద్రం సహకారంతో, స్వయంకృషితో పనిచేసి రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతానని హామీ ఇస్తున్నా' అంటూ చంద్రబాబు ప్రకటించారు.

## సీ-ప్లేన్ వినూత్న అవకాశం

రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి, ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి, ఉపాధి, ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలనూ ఉపయోగించుకోవాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అభివృద్ధి జరగాలి.. సంపద సృష్టి జరగాలి.. అప్పుడే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు అవకాశముంటుంది. అసలు సంపదే లేకుంటే అప్పులు చేసి.. అరకొర సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తే అది శాశ్వతం కాదు. ఇదే మాట అప్పుడూ చెప్పాను. ఇప్పుడూ చెబుతున్నాను. నేటి ఆధునిక టెక్నాలజీని పూర్తిగా వినియోగించుకొని జీరో పావర్టీకి కృషిచేసి.. పేదలను కూడా పైకి తీసుకురావొచ్చు. ఒక ప్రభుత్వ విధానం వల్ల ప్రస్తుత తరాలతో పాటు భావితరాల భవిష్యత్తును మార్చేందుకు అవకాశముంటుంది. 25ఏళ్ల ముందే ఐటీని ప్రమోట్ చేశాను. దీనివల్ల అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులకొస్తోంది. అందులో ఎక్కువగా తెలుగువారున్నారు. అమెరికాలోని భారతీయుల తలసరి ఆదాయం 1,20,000 డాలర్లు కాగా.. అమెరికాలోని అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు. ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే తలసరి ఆదాయం 3 వేల డాలర్లు. ఈ పరిస్థితిని అధిగమించడానికి ఆమెరికాలో ఉన్నా.. విజయవాడలో ఉన్నా ఆదాయం పెంచేందుకు ప్రయత్నిస్తున్నా. అర్థం చేసుకొని ముందుకొస్తే ఆకాశమే హద్దుగా అభివృద్ధికి ఈ ప్రభుత్వం అవకాశాలు ఇస్తుంది' అని సీఎం చంద్రబాబు భరోసానిచ్చారు.

## రాబోయే రోజుల్లో సీ-ప్లేన్ ట్రాన్స్‌పోర్టు

'ప్రధాని నరేంద్ర మోదీ సైతం సీ-ప్లేన్ అభివృద్ధికి ముందుకొచ్చారు. నేనూ ప్రయత్నం చేశాను. మామూలుగా విమాన ఛార్జీలు ఎంతుంటాయో అదే విధంగా సీ-ప్లేన్ ఛార్జీలు కూడా ఉండేస్థాయికి తేగలిగితే ఈ రంగానికి మంచి భవిష్యత్తు ఉంటుంది. సీ-ప్లేన్‌కు ఎక్కడా విమానాశ్రయాలు అవసరం లేదు. 934 కి.మీ.మేర మనకు తీరప్రాంతముంది. పక్కనే నగరాలున్నాయి. సీ-ప్లేన్ సహాయంతో పనులను చక్కబెట్టుకునే పరిస్థితి ఉంటుంది. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీ-ప్లేన్ ద్వారా ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు ఏర్పాటు చేసుకునే పరిస్థితి వస్తుంది. దానికి మనం కృషిచేయాల్సిన అవసరముంది. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా హైదరాబాద్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు తీసుకొచ్చాం. ఈరోజు ఆ విమానాశ్రయం వల్ల 18-20 శాతం వృద్ధిరేటు పెరిగింది. దేశంలో 800 విమానాలు ఉన్నాయి.. 275 హెలికాప్టర్లు ఉన్నాయి. ఈరోజు విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడుకు ఒకటే చెబుతున్నా. రాబోయే ఏడాదికాలంలో పది సీ-ప్లేన్లు అభివృద్ధి చేయండి. ఒకటి, రెండు సీ-ప్లేన్‌లను ఇక్కడే వాడుకునేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నా. ఒకప్పుడు మొత్తం మనమే చేయాలనేది విధానం.. ఇప్పుడు ప్రభుత్వ విధానం.. మనం ఒక పాలసీ ఇస్తే ప్రైవేటు వ్యక్తులు వచ్చి పెట్టుబడులు పెట్టి సంపద సృష్టించే పరిస్థితికి ఉంది. దీన్నే మనం ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానం అన్నాం. రోడ్లు వచ్చినా, విమానాశ్రయాలు వచ్చినా, విద్యుత్ వచ్చినా, అనేక మౌలిక వసతులు వచ్చినా అన్నీ పీపీపీలో వచ్చే పరిస్థితి వచ్చింది' అని సీఎం చంద్రబాబు వివరించారు.

## ఒక్క వాట్సాప్ మెసేజ్‌తో 100 రకాల సేవలు

ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా వాట్సాప్‌లో మెసేజ్ పెడితే అవసరమైన సర్టిఫికేట్ వచ్చే పరిస్థితి త్వరలో రానుందని.. 100 రకాల సేవలు అందుబాటులో రానున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. టెక్నాలజీని ఉపయోగించుకుంటే భవిష్యత్తు బంగారమవుతుంది. ప్రపంచం నేడు వేగంగా ముందుకెళ్తోంది. మారుతున్న పరిస్థితులను మనం ఎప్పటికప్పుడు అధ్యయనం చేసుకోవాలి. టెక్నాలజీలో వస్తున్న మార్పులను అడాప్ట్ చేసుకొని ముందుకెళ్లాలి. దీనివల్ల మన భవిష్యత్తుతోపాటు రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుంది. ప్రతి ఛాలెంజ్‌నూ ఒక అవకాశంగా మార్చుకోవాలి. ప్రతి సంక్షోభాన్నీ అవకాశంగా మలచుకోవాలని యువతకు సూచిస్తున్నా. మన రాష్ట్రంలో అపార వనరులున్నాయి. డైనమిక్ ప్రజలు ఉన్నారు. అదృష్టమో దురదృష్టమో తెలీదుకానీ ఇక్కడ ఉన్నవారు ఇక్కడ రాణించరుగానీ అమెరికాలో రాణిస్తారు. పక్క రాష్ట్రాల్లో రాణిస్తారు. ఇక్కడున్న వారు కూడా రాణించే విషయంపై నేను చాలా స్పష్టతతో ఉన్నాను. అందుకే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అని ఒకప్పుడు అంటే ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగం విస్తృతంగా పెరుగుతుంది. రాబోయే రోజుల్లో డ్రోన్ల ద్వారా ఎరువులను కూడా స్ప్రే చేసే పరిస్థితికి వస్తున్నాం. భూసారస్థాయిని కూడా డ్రోన్లు ద్వారా, శాటిలైట్ల ద్వారా తెలుసుకునే పరిస్థితి వస్తుంది. పంట ఎంత వస్తుందో డ్రోన్ల ద్వారా అంచనా వేసి.. కోతలకు, మార్కెటింగ్‌కు ముందుగానే ఏర్పాట్లు చేసుకునే పరిస్థితి వస్తుంది. నాలెడ్జ్ ఎకానమీలో పెను మార్పులు వచ్చాయి. ఇంకా వస్తాయి. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యమివ్వాలి. స్మార్ట్ వర్క్ వల్ల పదిరెట్లు ఎక్కువ పనిచేసే అవకాశం వస్తుంది. రియల్‌టైమ్ డేటాతో విప్లవాత్మక ప్రయోజనాలు ఉంటాయి. భవిష్యత్తులో ఏ నిర్ణయమైనా 80 శాతం కచ్చితత్వంతో తీసుకుంటే ఆ నిర్ణయం వల్ల మంచి ఫలితాలు వస్తాయి' అని ముఖ్యమంత్రి వివరించారు.

## డీప్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నాం

నేడు డీప్ టెక్నాలజీ ప్రమోట్ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఈ డీప్ టెక్నాలజీని అడాప్ట్ చేసుకుంటే ప్రపంచానికి సేవలు అందించే అవకాశం యువతకు వస్తుందన్నారు. థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ అని అందుకే చెబుతూ వస్తున్నాను. ప్రధాని సైతం సీ-ప్లేన్ ఆలోచన చాలా మంచిదన్నారు. సీ-ప్లేన్ విధానాలను సరళీకృతం చేశారు. ప్రజలకు ఉపయోగపడేది ఏదైనా చేయగలిగే పరిస్థితిలో వారున్నారు. మనకు ఏడు పోర్టులున్నాయి. ఇంకా అయిదారు పోర్టులు వస్తాయి. మనకు ఏడు విమానాశ్రయాలున్నాయి. ఇంకా అయిదారు వస్తాయి. సీ-ప్లేన్ సహాయంతో ఎక్కడ కావాలంటే అక్కడ దిగొచ్చు. సముద్రంలో దిగొచ్చు. రిజర్వాయర్‌లో దిగొచ్చు. సీ-ప్లేన్ ప్రయాణం కొత్త అనుభూతినిస్తుంది. మౌలిక వసతులు మీద డబ్బులు ఖర్చుచేస్తే 2నుంచి 2.5 రెట్లు మల్టిప్లయర్ ఎఫెక్ట్ వస్తుంది. ఉద్యోగాలు, ఆదాయం, జీవీఏ, జీఎస్‌డీపీ.. వంటివన్నీ ఆ మేరకు వస్తాయి. అదే పర్యాటకంపై పెట్టుబడులు పెడితే నాలుగునుంచి 6 రెట్లు మల్టిప్లయర్ ఎఫెక్ట్ వస్తుంది. ఈ విషయాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరముంది. ప్రపంచంలోని అతి సుందరమైన 10 ప్రాంతాల్లో గండికోట ఒకటి. అమెరికాలోని గ్రాండ్ కేనియన్‌తో సమానంగా మన గండికోట ఉంటుంది. దీన్ని మనం ఉపయోగించుకోలేకపోయాం. ఆరోజు ఎన్టీ రామారావు ఇరిగేషన్ ప్రాజెక్టు గండికోటలో కట్టారు. దాన్ని ఈరోజు పూర్తిచేసిన తర్వాత 25 టీఎంసీ జలాలు అందులో పెట్టే పరిస్థితికి వచ్చాం. నేరుగా ఇక్కడ సీ-ప్లేన్ ఎక్కి వెళితే నేరుగా గండికోటలో దిగి.. అక్కడ హోటల్లో ఉండి.. మళ్లీ విజయవాడకు వచ్చే పరిస్థితి. టూరిజం డెవలప్‌మెంట్‌కు ఉండాల్సింది, మంచి హోటళ్లు, ఆతిథ్యం, మంచి రవాణా సౌకర్యాలు, మంచి ప్రాంతాలు. మనకు అన్నీ ఉన్నాయి. కానీ.. ఇప్పటివరకు వీటిని సద్వినియోగం చేసుకోలేదు. టూరిజం వల్ల వైట్ కాలర్ జాబ్స్ వస్తాయి' అని సీఎం వివరించారు.

'టూరిజానికి ఇండస్ట్రియల్ స్టేటస్ ఇచ్చాం. త్వరలోనే విధానం వస్తుంది. మంచి హోటళ్లు తీసుకొస్తాం. ఆతిథ్యానికి ప్రాధాన్యం ఇస్తాం. కోనసీమ, అరకు వంటి సుందర ప్రాంతాలున్నాయి. అరకులో ప్రకృతి సోయగాలను చూస్తూ కాఫీ తాగితే వచ్చే అనుభవం పారిస్‌లో రాదని చెబుతున్నా. రాష్ట్రంలో లా అండర్ ఆర్డర్ సమస్య ఉంటే టూరిజం రాదు. రౌడీలుండే ప్రాంతానికి ఎవరూ రారు. ప్రశాంతమైన వాతావరణముంటే, దానికోసమే ప్రపంచం మొత్తం వచ్చే పరిస్థితి ఉంటుంది. పరిశ్రమలు వస్తాయి. మన భవిష్యత్తు బాగుంటుందని నమ్మకంగా చెబుతున్నా' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## సీ-ప్లేన్ ఓ కొత్త ప్రయోగం

సీ-ప్లేన్ ఓ కొత్త ప్రయోగమని.. చాలా సంతోషమని.. ఇలాంటి ప్రయోగాలు దేశంలో, ప్రపంచంలో ఎక్కడ జరిగినా మొదట అది అమరావతిలోనే జరగాలి.. మొట్టమొదట మనమే ప్రారంభించాలనేది మా అభిమతం. భవిష్యత్తులో ఇలాంటి వినూత్న కార్యక్రమాలన్నో చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, కష్టాలను అధిగమించి లక్ష్య సాధనకు పనిచేస్తామంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి హామీ ఇచ్చారు.



### ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




# స్మార్ట్ గవర్నెన్స్‌కు ఆద్యుడు మన చంద్రన్న

1. పాలనా సంస్కరణలపై 1997 జనవరిలో దేవేందర్ గౌడ్ సారథ్యంలో మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించారు.
2. పెండింగ్ ఫైళ్ల పరిష్కార వారోత్సవాలు నిర్వహించారు - ఎలక్ట్రానిక్ ఫైల్ విధానాన్ని ప్రవేశ పెట్టారు
3. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం 1999 జనవరి 26న విజన్ 2020 ప్రవేశపెట్టారు
4. శాసన సభ్యులు, మండలి సభ్యులకు ప్రవర్తనా నియమావళిని రూపొందించారు
5. సభా కార్యక్రమాల్ని ప్రత్యక్ష ప్రసారం చేయించారు
6. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా బడ్జెట్ రూపొందించారు
7. సచివాలయంలో కంప్యూటర్లతో అనుసంధానించి సిబ్బంది సామర్థ్యాన్ని పెంచారు
8. పురపాలక సంఘాల్లో కంప్యూటర్లు ప్రవేశపెట్టి 1200 సం.రాలు చేతిరాత రికార్డులను అప్ డేట్ చేయించారు
9. ఉమ్మడి రాష్ట్రంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్ మెంట్ స్థాపించి మంత్రులు, ఉన్నతాధికారులకు శిక్షణ ఇప్పించారు
10. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం కోసం సిటిజన్ చార్టర్లు ప్రవేశ పెట్టారు
11. సులభతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల కార్డ్ ప్రాజెక్టు పెట్టారు
12. 46 రకాల పౌరసేవల కోసం ఈ సేవా కేంద్రాలు స్థాపించారు
13. స్మార్ట్ గవర్నమెంట్ కోసం 12 శాఖల్లోని ఏ కార్యకలాపాలనైనా నియంత్రించే వ్యవస్థను 1 నవంబర్ 2002 లో ప్రారంభించారు
14. నవ్యాంధ్రలో RTGS లను స్థాపించారు
15. స్మార్ట్ గవర్నెన్స్.. హార్డ్ వర్క్ చంద్రన్న విజయ రహస్యం






చైతన్యరథం

# పర్యాటక అద్భుతం.. శ్రీశైలం

- పవిత్ర క్షేత్రానికి 'సీ ప్లేన్' అద్భుత ఆవిష్కరణ
- బ్యారేజ్ టు శ్రీశైలానికి జర్నీ.. గొప్ప అనుభూతి
- మార్చినుంచి అందుబాటులోకి పర్యటకానందం
- కొత్తపుంతలు తొక్కనున్న రాష్ట్ర టూరిజం సెక్టార్
- పర్యాటక రంగానికి ఇండస్ట్రీ హోదా ఇచ్చాం
- శ్రీశైలం మాస్టర్ ప్లాన్ కొరకు మంత్రులతో కమిటీ
- మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




శ్రీశైలం (చైతన్య రథం): రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో "సీ ప్లేన్" ఓ అద్భుత ఆవిష్కరణగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. శనివారం శ్రీశైలం పాతాళగంగ రోప్ వే ఎంట్రీ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... శ్రీశైలం ఒక దివ్య క్షేత్రం. పరమశివుని 12 జ్యోతిర్లింగాలలో శ్రీశైలం ఒకటి. ఈరోజు సీప్లేన్ కార్యక్రమం ఇక్కడ ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నా. ప్రకాశం బ్యారేజ్ నుంచి శ్రీశైలం వరకు సీప్లేన్లో ప్రయాణం చేయడం అద్భుతంగా ఉంది. పరమ పవిత్రమైన విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో సీ ప్లేన్ ప్రారంభమై... మరొక దివ్యక్షేత్రం శ్రీశైలంలో దిగడం అదృష్టంగా భావిస్తున్నాం. మంచి ప్రదేశం, అద్భుతమైన దృశ్యాలు చూస్తూ 40 నిమిషాల్లో విజయవాడ నుంచి శ్రీశైలం చేరుకున్నాం. హెలికాప్టర్లు, విమానాల్లో తిరిగిన దానికన్నా కొత్త అనుభూతి కలిగింది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

'శ్రీశైలం పుణ్యక్షేత్ర దర్శనానికి సాధారణ రోజుల్లో 25 వేలమంది వస్తున్నారు. వారాంతంలో అయితే 70 వేలవరకు, ముఖ్యమైన రోజులలో 1.5 లక్షలమంది సందర్శకులు వస్తున్నారు. ఇక్కడ పర్యటకానికి చక్కటి వనరులున్నాయి. ఉన్న సమస్యలను అధిగమించి ఒక దివ్యక్షేత్రంలో పర్యాటక రంగాన్ని ప్రమోట్ చేయాలి. శ్రీశైలం అటవీ ప్రాంతం. వన్యప్రాణుల అభయారణ్యంలో ఉంది. ఇక్కడ పులులు, చిరుతపులులు, ఇతర అడవి జంతువులు చాలా ఉన్నాయి. పర్యాటకులకు ఆసక్తి, ఆనందాన్ని కలిగిస్తాయి. శ్రీశైలం డ్యాం నిండినప్పుడు నీరు వదిలితే పర్యాటక విహార యాత్రలో ఇదొక ఆహ్లాదకరమైన సన్నివేశం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

'దట్టమైన అడవుల మధ్యలో ఉన్న ఇష్టకామేశ్వరి అమ్మవారిని దర్శిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇక్కడ అక్కమహాదేవి గుహలు, చెంచుమహాలక్ష్మి గుడి, మ్యూజియం, సాక్షి గణపతి గుడి, శివాజీ గుడిలాంటి ఎన్నో క్షేత్రాలు కలిపి శ్రీశైలంలో పర్యాటకం, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయి. ఇలాంటి వాతావరణం మరెక్కడా దొరకదు. తిరుమల, శ్రీశైలంలాంటి పుణ్యక్షేత్రాలు ప్రశాంత వాతావరణంలో ప్రకృతి ఒడిలో జీవితకాలాన్ని మరింత పెంపొందిస్తాయి' అని చంద్రబాబు అన్నారు.

2014-19లో రూ. 47 కోట్లతో ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక కేంద్రంగా తయారు చేయాలని ముందుకు వెళ్లాం. రథాలు తిరగడానికి రోడ్లు





వెడల్పు చేశాం. రింగ్ రోడ్డు ఏర్పాటు చేశాం. రోప్ వే తీసుకొచ్చాం. కానీ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి ముందుకు సాగలేదన్నారు. దోర్నాలలో నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వు ఉంది. అక్కడ జంగిల్ హెూం కాటేజ్‌లు. అడ్వెంచర్ కార్యక్రమాలు, ఎడ్యుకేషన్ నేచర్ పార్క్, కిడ్స్ పార్క్, మినీ జిమ్, ఆర్చరీలాంటి అనేకమైన కార్యక్రమాలున్నాయి. ప్రకృతిపరంగా అనేక కార్యక్రమాలు చేయడానికి అనుకూలమైన ప్రదేశం ఇది. తుమ్మలబయలు, రోళ్లమడుగులోని జంగిల్, టైగర్ సఫారీలాంటి నిర్మాణాలు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మరింత పర్యాటక, ఆధ్యాత్మిక శోభను అందిస్తాయని చంద్రబాబు పేర్కొన్నారు. నల్లమల అభయారణ్యంలో వన్యప్రాణులను సంరక్షించుకుంటూ.. పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేస్తామని చంద్రబాబు ఉద్ఘాటించారు.

శ్రీశైలంలో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కమిటీ ఏర్పాటు చేస్తాం. మంత్రులు పవన్, ఆనం, దుర్గేశ్, జనార్ధన్‌రెడ్డిలతో కమిటీ ఏర్పాటు చేస్తాం. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, అటవీ, దేవాదాయ శాఖ సలహాలు తీసుకుని వీలైనంత త్వరగా నివేదిక తెప్పించుకొని ముందుకెళ్తాం. శ్రీశైలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. సున్నిపెంట ప్రాంతాన్ని కూడా నివాసయోగ్యమైన ప్రాంతంగా, ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం. శ్రీశైలం తోపాటు 13వ శతాబ్దం నాటి గ్రాండ్ కెనాన్ ఆఫ్ ఇండియాగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన గండికోటను మరింత అభివృద్ధి చేస్తాం. ద్రావిడ ఇండో ఇస్లామిక్ పర్షియన్ వాస్తు కలలకు మారుపేరైన గండికోటలో.. సాహస కార్యక్రమాలకు మంచి అవకాశాలు ఉన్నాయి. కేంద్ర పర్యాటక శాఖ సహకారంతో.. గండికోట పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. గండికోట ప్రపంచంలోనే టాప్ 10లో ఉంది. గండికోటను అభివృద్ధి చేస్తే సుందర పర్యాటక ప్రాంతంగా మారుతుంది. గండికోటలో కూడా సీప్లేన్ కార్యకలాపాలు ఉండేలా చర్యలు తీసుకుంటా'మని సీఎం చందబాబు స్పష్టం చేశారు.

అమరావతి- శ్రీశైలం వరకు ఇవాళ సీప్లేన్ ట్రయల్ రన్ జరిగిందని, మార్చినుంచి కార్యకలాపాలు కొనసాగిస్తామని ముఖ్యమంత్రి వివరించారు. కేంద్ర సహకారంతో సీప్లేన్ కార్యకలాపాలు విస్తృతం చేస్తామన్నారు. "పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్ ఇచ్చాం. గండికోట, శ్రీశైలం, లంబసింగి, ఋషికొండ, కాకినాడ, తిరుపతి.. వీటన్నిటికనీ కలుపుతూ టూరిజాన్ని అభివృద్ధి చేయగలిగితే.. రాష్ట్రాన్ని టూరిజంపరంగా.. ప్రపంచానికే ఒక డెస్టినేషన్‌గా తయారు చేయవచ్చు. రాబోయే రోజుల్లో పర్యాటకం కోసం మనం వేరే ప్రాంతాలకు పోవడంకాకుండా.. వేరే ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. రాష్ట్రాన్ని ఒక టూరిజం డెస్టినేషన్‌గా తయారు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

నా జీవితంలో నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. మొన్నటి వరకు రాష్ట్రంలో జరిగిన పాలన కారణంగా రాష్ట్రంలో అన్ని శాఖలు, వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. మొత్తంగా విధ్వంసం జరిగింది. బ్రాండ్ ఏపీ ఇమేజ్ దెబ్బతింది. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు గెలవాలని ఆశించాం. ప్రజలు గెలిచారు. మన ప్రభుత్వం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభమైంది. అభివృద్ధి సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వానికి రెండు కళ్ళు. ఒకవైపు గతంలో జరిగిన నష్టాన్ని పూడుస్తూనే.. అభివృద్ధి దిశగా అడుగులేస్తున్నాం. అభివృద్ధి చేస్తే సంపద వస్తుంది. సంపద సృష్టితో సంక్షేమం అమలవుతుంది. ప్రజలు ఇచ్చిన ఆక్సిజన్‌తో.. వెంటిలేటర్లపై నుండి కోలుకున్నాం' అన్నారు.

'ప్రస్తుతం రాష్ట్రములోని అన్ని రిజర్వాయర్లు 93 శాతం నీటిని నింపుకొని పుష్కలంగా ఉన్నాయి. నదుల అనుసంధానంతో రాష్ట్రంలో అన్ని రకాల వనరులను అభివృద్ధి చేయవచ్చు. పెన్నా గోదావరి వంశధార కలపాలని కృషి చేస్తున్నాం. పోలవరంలో రూ.990 కోట్లతో మరల పార్లల్‌గా డయాఫ్రమ్ వాల్ కడుతున్నాం. రాయలసీమకు గోదావరి నీరు వస్తే పెద్ద మార్పు అవుతుంది. త్వరలోనే శుభవార్త చెబుతా. రాయలసీమకు ఉన్న వనరులు ఎక్కడా లేవు. సోలార్, విండ్, జల విద్యుత్ అభివృద్ధికి అవకాశముంది. కొప్పర్తి ఓర్వకల్లు పారిశ్రామిక వాడలతోపాటు డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. తద్వారా ప్రపంచానికే డ్రోన్ వినియోగం, పైలట్స్ ఇక్కడే తయారవుతారు. రాయలసీమలో ఇండస్ట్రీపరంగా అన్ని రకాల వనరులున్నాయి. అందుకు తగ్గట్టు నీటి అవసరాలు కూడా ఉన్నాయి. నీటి అవసరాలను తీర్చేందుకు తగిన ప్రణాళికలను రూపొందిస్తున్నాం. ప్రాధాన్యతక్రమంలో ప్రణాళికా ప్రకారం రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తా'మని చంద్రబాబు వివరించారు.

మీడియా సమావేశంలో కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరుచరితారెడ్డి, జయ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉన్నతాధికార్లు తదితరులు పాల్గొన్నారు.





## రాజకీయ ముసుగు రౌడీలను వదిలేది లేదు

శ్రీశైలం (చైతన్య రథం): రాజకీయం ముసుగులో రాష్ట్రాభివృద్ధికి అడ్డుతగులుతున్న దుష్టశక్తులను వదిలిపెట్టేది లేదని సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర స్వరంతో హెచ్చరించారు. 'సీ ప్లేన్' ట్రయల్ రన్‌లో భాగంగా శ్రీశైలం చేరుకున్న సీఎం చంద్రబాబు అక్కడ మీడియాతో మాట్లాడారు. 'కొన్ని దుష్ట శక్తులు.. రాజకీయ స్వలాభం కోసం సోషల్ మీడియాను ఇష్టానుసారం వాడుతున్నాయి. అలాంటి వారిని వదిలి పెట్టేది లేదు. ఐదేళ్లుగా అభివృద్ధి ఆగిపోయింది. ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారు. ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చారు. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటాం. వైసీపీ నేతల కుటుంబ సభ్యుల మీద పోస్టులు పెట్టినా వదలం. ఆడబిడ్డల జోలికి వస్తే ఊరుకునేది లేదు. రౌడీయిజం చేస్తే సహించేది లేదు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం. జగన్‌కు తల్లి, చెల్లి అంటే గౌరవం లేదు. మాకు సభ్యత, సంస్కారం ఉన్నాయి. మృగాలను ఎలా నిలువరించాలో మాకు తెలుసు. నా దగ్గర రౌడీలు, గూండాలు ఆటలు సాగవు. సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే చర్యలు తప్పవు. రౌడీలు, ఆంబోతులను కట్టడి చేస్తాం. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. మా ప్రభుత్వం లా అండ్ ఆర్డర్‌ను ప్రభుత్వం పక్కాగా నిర్వహిస్తోంది. తప్పును తప్పుగా చూస్తాం, తప్పు చేసిన వాడిని ఊరికే వదలం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు.

# గన్నవరానికి కూచిపూడి థీమ్

- ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ డిజైన్ల మార్పాలని ఆదేశం
- 2025 జూన్‌నాటికి పనుల పూర్తికి దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్‌నాటికి పూర్తి చేయాలని సీఎం అధికారులను కోరారు. కూచిపూడి థీమ్‌తో టెర్మినల్ బిల్డింగ్ డిజైన్లు ఉండాలని సీఎం సూచించారు. ప్రస్తుత మున్న డిజైన్లు ఆకర్షణీయంగా లేవని... నిర్మాణంలో మన సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉండాలన్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో గన్న వరం ఎయిర్‌పోర్టు విస్తరణ పనులపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి, పౌర విమానయానశాఖ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభు త్వ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు. పౌర విమానయాన అధికారులు ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుతం పనులు జరుగుతున్న తీరును, ప్రగతిని వివ రించారు. రూ.611 కోట్లతో జరుగుతున్న న్యూ ఇంటి గ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇప్పటి వరకు దీనికి సంబంధించి 58.50 శాతం పనులు పూర్తైనట్టు అధికారులు వివరించారు. అదేవిధంగా రూ.85 కోట్ల తో నిర్మిస్తున్న ఏటీసీ టవర్‌పనులు 52శాతం పూర్తైనట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుతమున్న డిజైన్లపై చర్చ జరిగింది. డిజైన్లు మార్పాలని, రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించాలని సీఎం అన్నారు. మన సంస్కృతి ప్రతిబింబించేలా ఇంటీరియర్ డిజైన్లు ఉండా లని సీఎం సూచించారు. మన హస్తకళల ప్రతిరూపా లు ఇంటీరియర్ వర్కుల్లో కనిపించాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా 5చోట్ల ఎయిర్ స్ట్రిప్‌లు అందుబాటులోకి తేవా లనే ఆలోచనలో ఉన్నామని పౌర విమాన యాన శాఖ అధికారులకు సీఎం వివరించారు. మూలపేట, కుప్పం, దగదర్తి, తాడేపల్లిగూడెంతోపాటు అనంతపురం-తాడిపత్రి మధ్యలో ఒక ఎయిర్ స్ట్రిప్ తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నామని సీఎం తెలిపారు. ఎయిర్ కనెక్టివిటీ పెంచి ఎకనమిక్ యాక్టివిటీ పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు, నిర్ణయాలకు పౌరవిమానయాన శాఖ సహకారం కావాలని ముఖ్యమంత్రి కోరారు.

# ఇదొక నూతనాధ్యాయం!

- సీ ప్లేన్ డెమో లాంచ్ గొప్ప ప్రయోగం
- రాష్ట్ర రూపురేఖలను మారుస్తుందని విశ్వసిస్తున్నా
- కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు



అమరావతి(చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో సీ ప్లేన్ డెమో లాంచ్‌తో నూతన అధ్యాయం ప్రారంభమైందని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మో హన్‌నాయుడు అన్నారు. చంద్రబాబు హయాంలో ఎన్నో విశిష్ట కార్యక్రమాలు జరుగుతుంటాయని.. తాజాగా నిర్వహించిన సీ ప్లేన్ లాంచ్ కూడా అలాంటిదేనన్నా రు. సీ ప్లేన్ లాంచ్ కార్యక్రమం కేవలం ఆంధ్రప్రదేశ్ రూపురేఖలనే కాకుండా భారతదేశ రూపురేఖలను మార్చుతుందన్న విశ్వాసం ప్రకటించారు. సీ ప్లేన్ ఆపరేషన్స్ ప్రపంచంలో అనేక దేశాల్లో జరుగుతున్నా యని.. మన దేశంలోనూ గతంలో ఓ ప్రయత్నం జరి గిందన్నారు. కోవిడ్ వంటి కొన్ని కారణాల వల్ల అందు లో జాప్యం జరిగిందన్నారు. రాష్ట్రంలో సీ ప్లేన్ రంగం అభివృద్ధికి మంచి పొటన్షియల్ ఉందని, ప్రధాని సైతం ఈ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. అన్ని కోణాలను స్పృశించి భారతదేశాన్ని పౌర విమానయాన రంగాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లనున్నట్టు స్పష్టం చేశారు. గైడ్‌లైన్స్ మార్చి ఈ కార్యక్రమానికి నాంది పలికామన్నారు. ఇదే పున్నమి ఘాట్‌లో డ్రోన్ షోను ఘనంగా నిర్వహించి అయిదు గిన్నిస్ రికార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ చంద్రుడు హయాంలో ఎప్పుడూ నిండు పున్నమేనని సీఎంను కొనియాడారు. ఎక్కడ వాటర్ ఉంటే అక్కడ సీ ప్లేన్‌ను ల్యాండ్ చేయొచ్చు.. టేకాఫ్ చేయొచ్చని.. చాలా చిన్న దేశమైన మాల్దీవుల్లో సుమారు 110 సీ ప్లేన్స్ నడుస్తు న్నాయని.. వీటిలో ఏడాదికి 5 లక్షల మంది ప్రయాణి స్తున్నారని వివరించారు. మరి భారతదేశంలో స్లీ ప్లేన్ రంగానికి ఉన్న పొటన్షియల్‌ను వెలికితీసి ఎక్కడో ఒక దగ్గర ముందడుగు పడాలి. ఆ అడుగు చంద్రబాబు హయాంలో పడిందన్నారు. ఉడాన్ కార్యక్రమానికి సీ ప్లేన్‌ను జోడిస్తే ఎన్నో రూట్లు ఏర్పడ్డాయని వివరించా రు. చంద్రబాబు మార్గదర్శనంతో భవిష్యత్తులో మరిన్ని మార్గాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేంద్రం నుంచి పూర్తి సహకారం రాష్ట్ర సీ ప్లేన్ రంగానికి అందుతుందని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మించాలం టే పెద్దఎత్తున భూమి కావాలి. అదే సీ ప్లేన్‌కు అయితే ఎలాంటి విమానాశ్రయం అవసరం లేదని.. తీరప్రాం తం లేదంటే నదులువంటివి ఉంటే చాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌ను లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారని.. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు తోడుగా నిలబడి..అన్నిరకాలుగా అభివృద్ధి సాధించేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు హామీ ఇచ్చారు.

## మరిన్ని సీ ప్లేన్‌లకు ప్రణాళికలు: కందుల దుర్గేష్



ముఖ్యమంత్రి చంద్రబాబు కీర్తి కిరీటంలో సీ ప్లేన్ ప్రారంభోత్సవ మరో కలికితురాయిగా పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు. జలమార్గం ద్వారా ఆకాశమార్గంలో పయనించే సీప్లేన్ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవటం సంతోషకరమన్నారు. పర్యాటకులకు మధురానుభూతి కలిగించే సీ ప్లేన్లు త్వరలోనే మరిన్ని ప్రాంతాల్లో ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. టూరిజం సర్క్యూట్ల ద్వారా రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు మంత్రి దుర్గేష్ తెలిపారు. దేవాలయ దర్శనంతో పాటు ప్రకృతి సౌందర్యంలో ప్రయాణికుడు విహరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగాన్ని సమూలంగా నాశనం చేసిన దుర్మార్గ ప్రభుత్వాన్ని చూశామని, ఇప్పుడు పర్యాటక రంగాన్ని పట్టాలెక్కించేందుకు, పర్యాటక రంగంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, అద్భుతమైన ప్రగతిని చూపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషిని చూస్తున్నామన్నారు. సీ ప్లేన్ కార్యక్రమాన్ని వయబుల్ చేసుకునేందుకు రాబోయే రోజుల్లో ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. అరకు వ్యాలీ, శ్రీశైలం, తిరుపతి, నదీతీర సమీపంలోని రాజమహేంద్రవరం, కోనసీమలాంటి ప్రాంతాల్లో నీటిమీద ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. చుట్టుపక్కలఉండే పచ్చని పర్యాటకాన్ని పర్యాటకులు అనుభూతి చెందేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని మంత్రి వివరించారు.

## పర్యాటకులకు మెరుగైన మౌలిక వసతులు: జనార్ధన్‌రెడ్డి



రోడ్లు, భవనాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లా డుతూ అమరావతి వేదికగా నిర్వహించిన డ్రోన్ సదస్సు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో నమోదవడం తో మన రాష్ట్రం దేశంలోనే గుర్తింపు పొందిందన్నారు. పలు నూతన ఆవిష్కరణలకు వేదికగా నేడు మన రాష్ట్రం నాంది పలుకుతుందన్నారు. విమానరంగం, పర్యాటకరంగాలని మరింత ప్రోత్సహించే విధంగా పర్యాటకులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిం చే విధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. పర్యాటక రంగ అభివృద్ధితోపాటు ఉపాధి పెంచడం, నూతన విమానాశ్రయాలు నిర్మించడం, ఆధునీకరణ వంటి అనేక కార్యక్రమాలను తమ శాఖ తరపున నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాకు మెరుగైన కనెక్టివిటీ పెంచడం తద్వారా పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే ఉత్తమ పర్యాటక రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యాటక, విమానయాన రంగాల అభివృద్ధికి అందిస్తున్న తోడ్పాటు, చొరవతో రాష్ట్రంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం 5వేల కోట్ల పెట్టుబడితో ముఖ్యమైన ప్రాజెక్ట్ ఆవిష్కృతం కానుందన్నారు. రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాలతో పాటు దేశీయంగా రాజమండ్రి కడప, కర్నూలు విమానాశ్రయాలు ద్వారా ప్రయాణికులకు సేవలందిస్తున్నామన్నారు. సీ ప్లేన్ ద్వారా కీలక పర్యాటక ప్రదేశాలను అనుసంధానిస్తామని మంత్రి వెల్లడించారు.



ద్వాదశ లింగాలలో రెండో జ్యోతిర్లింగం... ఆరవ అష్టాదశ శక్తిపీఠం... ఇలలో వెలసిన కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం... ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేదమంత్రాలతో స్వామివారి దర్శనార్థం అర్చకులు, అధికారులు ఆలయంలోకి తీసుకెళ్లారు. ఆలయంలో ప్రథమంగా రత్నగర్భ గణపతిని దర్శించుకున్న ముఖ్యమంత్రి, అనంతరం శ్రీశైల మల్లికార్జున స్వామిని, శ్రీ భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో ముఖ్యమంత్రికి వేద పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సీఎం చంద్రబాబు వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్రమంత్రులు ఉన్నారు.






















# ప్రతి పదవీ ప్రజలకు మేలు చేసే ఓ బాధ్యత

- అందరినీ కలుపుకు వెళ్లేలా పని చేయండి
- ఎన్డీయే ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ముందుకెళ్లాలి
- నైపుణ్య గణన జాతీయ స్థాయిలో చర్చనీయాంశమవుతోంది
- నామినేటెడ్ పోస్టులు పొందిన నేతలతో పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్య రథం): 'పదవులు పొందిన నాయకులు పదిమందినీ కలుపుకువెళ్లాలి. సరికొత్త నాయకత్వాన్ని తయారు చేయాలి. ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా, సమర్థంగా నిర్వర్తించాల'ని జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు, అవినీతికి దూరంగా పని చేయాలని సూచించారు. నామినేటెడ్ పోస్టుల రెండో జాబితా విడుదల అనంతరం పోస్టులు పొందిన జనసేన నాయకులతో శనివారం మధ్యాహ్నం తన నివాసంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా మాట్లాడారు. నామినేటెడ్ పోస్టుల ప్రాధాన్యం, కూటమి ప్రభుత్వ విధివిధానాలను వివరించారు.

'అన్ని కులాలకు చెందిన ప్రజలు ఆదరిస్తేనే నాయకుడవుతారు. ప్రజలను కులాలకు, మతాలకు, ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా చూడాలి. అలాంటి కీలకమైన బాధ్యతలు నామినేటెడ్ పోస్టుల ద్వారా వచ్చాయి. ఇచ్చిన పదవుల ప్రాధాన్యాన్ని, అధికారాలను, దాని ద్వారా ప్రజలకు చేయాల్సిన మంచిని పూర్తిస్థాయిలో అధ్యయనం చేయండి. ప్రతి పదవి కిందిస్థాయిలో కూటమి ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకున్న సగటు ప్రజలకు సేవ చేసేదిలా ఉండాలి. వారికి అండగా నిలిచేలా పనిచేయాలి. కులాలను దాటి పనిచేయాల్సిన అవసరం ఉందని గుర్తు పెట్టుకోండి అని సూచించారు.

### ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం కోసం పని చేయండి

నామినేటెడ్ పోస్టులను పొందిన వారు ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యాల ప్రకారం పని చేయాలి. దానికి అనుగుణంగా మాట్లాడాలి. ఎట్టి పరిస్థితిలో ప్రోటోకాల్ మర్చిపోవద్దు. ప్రధాని నరేంద్ర మోదీకీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకి తగిన గౌరవమిస్తూ.. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలి. కేవలం జనసేన పార్టీ ప్రతినిధులుగానే కాకుండా, ఎన్డీయే ప్రభుత్వంలో భాగంగా మాట్లాడండి. మీ పదవీ కాలంలో నాలుగైదు మంచి పనులు చేసి చిరస్థాయిగా నిలిచిపోవాలని సూచించారు.

### గత సీఎం పోలీసు వ్యవస్థను బెదిరిస్తున్నారు

ఎన్డీయే ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా మాట్లాడండి. ఇష్టానుసారం సబ్జెక్టు లేకుండా మాట్లాడొద్దు. గత ముఖ్యమంత్రి ఇటీవల మీడియా సమావేశంలో పోలీసులను బెదిరిస్తున్న తీరును మనమంతా చూశాం. తమను అరెస్టులు చేస్తే సప్త సముద్రాలు దాటి వచ్చి కూడా పగ తీర్చుకుంటామన్నట్టు మాట్లాడుతున్నారు. ఇది కచ్చితంగా పోలీసు వ్యవస్థను బెదిరించడమే.

సోషల్ మీడియాలో అయినా, మీడియా ముఖంగా అయినా పద్ధతిగా మాట్లాడటం నేర్చుకోవాలి. వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలి. ఎక్కడా మాట మీరకుండా ముందుకు వెళ్లండి. వ్యక్తిగతంగా మాట్లాడొద్దు. పాలసీల మీద, పాలసీలపైనే చర్చలు చేయండి. శాంతిభద్రతల విషయంలో ప్రాధాన్యం ఇవ్వండి. సమస్యలుంటే పరిష్కారమయ్యేలా తప్పనిసరిగా కృషి చేద్దాం" అని ఉద్బోధించారు. సమావేశంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, రెండో జాబితాలో పదవులు పొందిన చిల్లపల్లి శ్రీనివాసరావు, కొత్తపల్లి సుబ్బారాయుడు, పెదపూడి విజయ కుమార్, తుమ్మల రామస్వామి, పాలవలస యశస్వి, డి.సి.వరుణ్, చిలకలపూడి పాపారావు, కొరికాన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### టి.టి.డి. బోర్డు సభ్యులతో భేటీ

తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులుగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన బి.మహేందర్ రెడ్డి, అనుగోలు రంగశ్రీ, బి.ఆనందసాయి మర్యాదపూర్వకంగా పవన్ కళ్యాణ్‌తో భేటీ అయ్యారు. తమకు పవిత్ర బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తిరుమల క్షేత్రం పవిత్రతను కాపాడే బృహత్తర బాధ్యతను నియమబద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా పవన్ సూచించారు.

# బాధ్యత లేకపోతే ఎలా?



- రోడ్డు ప్రమాదాల సమయంలో నిర్లక్ష్యం తగదు
- పోలీసులకు ఉప ముఖ్యమంత్రి పవన్ ఉద్బోధ
- కాకినాడ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు పరామర్శ
- పోలీసుల తరఫున ఆ కుటుంబాలకు క్షమాపణ...
- సొంత ట్రస్ట్‌నుంచి రూ.2 లక్షల చొప్పున సాయం

అమరావతి (చైతన్య రథం): రోడ్డు ప్రమాదాల పట్ల పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్బోధించారు. పోలీసులు బాధ్యతగా పనిచేయకపోతే వారు చేసిన తప్పులు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తాయన్నారు. ఇటీవల కాకినాడ జిల్లా తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతిచెందగా, ఈ వ్యవహారంలో పోలీసులు ప్రవర్తించిన తీరుపట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితుల తల్లిదండ్రులపట్ల పోలీసులు వ్యవహరించిన తీరు ఆ కుటుంబాలను తీవ్ర మనస్తాపానికి గురి చేసిందన్నారు. శనివారం మంగళగిరి లోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఇటీవల తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన భీమవరం ప్రాంతానికి చెందిన పోలిశెట్టి రేవంత్ శ్రీమురహరి, విజయవాడకు చెందిన నాదెండ్ల నిరంజన్‌ల కుటుంబ సభ్యులను పవన్ కళ్యాణ్ పరామర్శించారు. ప్రమాద వివరాలు తెలుసుకుని చలించిపోయారు. మృతుల కుటుంబాలకు తన ట్రస్ట్ 'పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్' నుంచి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన విషయం బాధించింది. ప్రమాదంపై ఫిర్యాదు చేసేందుకు వారి తల్లిదండ్రులు సమీపంలోని పోలీస్ స్టేషన్‌కి వెళ్తే అక్కడ అధికారులు ప్రవర్తించిన తీరు సరిగా లేదని తెలిసింది. రోడ్డు ప్రమాదంలో బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధ తీవ్రమైనది. అంతటి కష్టాన్ని దిగమింగుకున్నారు. ఇద్దరు విద్యార్థుల్లో రేవంత్ బ్రెయిన్ డెడ్ అయితే... ఆయన తల్లిదండ్రులు అవయవదానం చేయడం నన్ను కదిలించింది. అయితే పోలీసులు ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై ఎలాంటి కేసులు పెట్టలేదని తెలిసింది. కారులో ప్రయాణిస్తున్న వైద్యుడు కూడా బాధ్యతగా వ్యవహరించకపోవడం దారుణం.

### కేసుల భయాలుకంటే రోడ్డు ప్రమాద సమయాల్లో తక్షణ సాయం అవసరం

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని తక్షణం ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఘటనా స్థలిలో ఉన్నవారిపై ఉంటుందని పవన్ అన్నారు. 'కేసుల భయాలనుంచి బయటకు రావాలి. పోలీసులు ఉన్నతాధికారులు ఈ అంశంమీద అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి. క్షతగాత్రులకు తక్షణం వైద్యం అందితే ప్రాణాలు దక్కే అవకాశం ఉంటుంది. కాకినాడ జిల్లాలో రోడ్డు ప్రమాద ఘటనలో పోలీసులు ప్రవర్తించిన తీరుపట్ల నేను క్షమాపణలు చెబుతున్నాను" అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.

# ఓర్వకల్‌లో డ్రోన్ హబ్‌కు 300 ఎకరాలు

- స్థలాలను పరిశీలించిన డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ దినేష్ కుమార్
- స్థల సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- జిల్లా ఆర్టీజీఎస్, ఫైబర్ నెట్ జిల్లా కేంద్రాలూ పరిశీలన



అమరావతి(చైతన్యరథం): కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల స్థలంలో డ్రోన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.దినేష్‌కుమార్ తెలిపారు. ఓర్వకల్లు ప్రాంతాన్ని డ్రోన్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ప్రాంతంలో హబ్ ఏర్పాటుకు సంబంధించిన స్థలాలను దినేష్ కుమార్ శనివారం పరిశీలించారు. ఓర్వకల్లు, పాల కొలను, కోమరోలు, చింతపల్లె, సోమయాజుల పల్లోలో డ్రోన్ హబ్ ఏర్పాటుకు అనువైన భూములను స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన డ్రోన్ హబ్ స్థలాల సేకరణ గురించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. చింతలపల్లె గ్రామం వద్ద పాల కొలను, మరియు కొమరోలు వద్ద కొన్ని భూములు డ్రోన్ హబ్ ఏర్పాటుకు అనువైన స్థలాలున్నాయని వివరించారు. ఆస్థలాలను కూడా డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ ఓర్వకల్లును డ్రోన్‌హబ్‌గా ఏర్పాటు చేయాలని సీఎం ఎంతో దృఢ నిశ్చయ్యంతో ఉన్నారని, ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుం టోందని చెప్పారు. ఈ డ్రోన్ హబ్ ఏర్పాటువల్ల ఇక్కడ ఎంతో మందికి ఉపాధి ఉద్యోగావకాశాలు లభిస్తాయని, ఈ హబ్ ఏర్పాటుకు కావాల్సిన భూముల సేకరణకు అత్యంత ప్రాధాన్యతివ్వాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా భూములను గుర్తించి, స్థలసేకరణ పనులు చేపట్టాలని సూచించారు. స్థల సేకరణ, అనువైన స్థలాల గుర్తింపులో రెవెన్యూ, ఏపీఐఐసీ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. భూములు గుర్తింపు ఒకసారి పూర్తి చేస్తే వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని, సీఎం సూచనలతో ప్రాజెక్టు ఈ భూముల్లో ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపైన తుది నిర్ణయం తీసుకుంటారన్నారు. స్థల సేకరణ పనుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా అధికారులు పని చేయాలని సూచించారు. ఓర్వకల్ ఆర్డీఓ సందీప్‌కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, మండల తహసీల్దార్ విద్యాసాగర్‌లు ఆ ప్రాంతంలో భూముల లభ్యత గురించి డ్రోన్ కార్పొరేషన్ సీఎండీకి వివరించారు.

### జిల్లా ఆర్టీజీఎస్ కేంద్రం పరిశీలన

కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ జిల్లా సెంటర్ నిర్మాణ పనులను ఆర్టీజీఎస్ సీఈఓ కె దినేష్ కుమార్ పరిశీలించారు. కర్నూలు పర్యటనలో భాగంగా ఆయన జిల్లా కలెక్టరేట్‌లో చేపడుతున్న ఆర్టీజీఎస్ నిర్మాణ పనులు ఎంతమాత్రం జరుగుతున్నాయనేదాని గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఆర్టీజీఎస్ కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం ప్రతి జిల్లాలోనూ కలెక్టరేట్‌కు అనుసంధానంగా ఒక ప్రత్యేక ఆర్టీజీఎస్ జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందని, తద్వారా ఆయా జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, ఈవెంట్స్ అండ్ ఇన్సిడెంట్స్‌ను రియల్ టైమ్‌లో పరిశీలించి, సమీక్షించే వీలు కలుగుతుందన్నారు. ఈ కేంద్ర నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతిచ్చి నిర్ణీత గడువులోపు వీటి నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు.

### ఫైబర్‌నెట్ కేంద్రం పరిశీలన

కర్నూలు జిల్లాలోని ఫైబర్ నెట్ కేంద్రాన్ని ఏపీ ఫైబర్ నెట్ సీఎండీ హోదాలో దినేష్‌కుమార్ పరిశీలించారు. కర్నూలు జిల్లాలో ఫైబర్ నెట్ విస్తరణ పనులను అక్కడి అధికారులతో ఆయన సమీక్షించారు.

# సమస్యలపై పోటెత్తిన బాధితులు

- తమకు న్యాయం చేయాలంటూ విన్నపాలు
- అర్జీలు స్వీకరించిన నేతలు...
- సమస్యలు పరిష్కరిస్తామంటూ హామీ





మంగళగిరి (చైతన్యరథం): వివిధ సమస్యలపై శనివారం టీడీపీ కేంద్రకార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి అర్జీదారులు పోటెత్తారు. వారి నుండి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య, బుచ్చి రాంప్రసాద్, టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసులు అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలపై ఆయా అధికారులకు ఫోన్లుచేసి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేశారు.

**మాపై కక్షగట్టారు**

వైసీపీలోకి మారకుండా తాము టీడీపీలోనే ఉన్నామని తమపై కక్ష గట్టి అప్పటి వైసీపీ ఎమ్మెల్యే ఉషశ్రీచరణ్ తమపై అక్రమ కేసులు పెట్టి వేధించారని అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం ఎర్రప్పదొడ్డి గ్రామానికి చెందిన గొల్ల గోవిందు, గొల్ల కృష్ణప్పలు ఫిర్యాదు చేశారు. తమపై పెట్టిన అక్రమ కేసులు తొలగించి తమకు న్యాయం చేయాలని కోరారు. తిరుపతికి చెందిన జి.గజేంద్ర విజ్ఞప్తి చేస్తూ తనపై వైసీపీ హయాంలో పెట్టిన కేసుల నుండి విముక్తి కల్పించాలని కోరాడు.తాను నగరంలో టీడీపీ అనుబంధ కమిటీ సెక్రటరీగా పనిచేస్తున్నానని గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నేతలు తనను వైసీపీలో చేరమని ఒత్తిడి చేశారని వివరించాడు. తాను పార్టీ మారకపోవడంతో అక్రమంగా రౌడీషీట్ ఓపెన్ చేశారన్నాడు. తప్పుడు కేసులు పెట్టించారని వాపోయాడు. వాటివలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని.. వాటిని తొలగించి న్యాయం చేయాలని వేడుకున్నాడు.

చిత్తూరు జిల్లా సోమల మండలం పేట గ్రామానికి చెందిన కె గోవిందు విజ్ఞప్తిచేస్తూ తమ భూమిని వైసీపీ కబ్జాదారులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఫిరాయదు చేశాడు. తమ భూమికి తప్పుడు రికార్డులు సృష్టించేందుకు అధికారులు సహకరించారని ఆరోపించాడు. తప్పుడు రికార్డులు సృష్టించిన అధికారులు, భూమిని కబ్జాచేసిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకొని తమ భూమిని విడిపించాలని వేడుకున్నాడు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ నున్న గ్రామానికి చెందిన పోతురాజు విజ్ఞప్తి చేస్తూ గత ప్రభుత్వం పేదల ఇళ్లకోసం నవత్నాలలో భాగంగా తమభూమిని తీసుకుని పొలంలో ఉన్న మామిడి చెట్లను నరికి ఎటువంటి పరిహారం ఇవ్వకుండా తమను మోసం చేసిందని దీనిపై స్పందించి పరిహారం ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలానికి చెందిన రమణమూర్తి విజ్ఞప్తి చేస్తూ తన పొలాన్ని వైసీపీ నేతలు కబ్జా చేశారని దానిపై ప్రశ్నిస్తే దాడులు చేసి పరుష పదజాలంతో దూషిస్తున్నారని వాపోయాడు. కబ్జాపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని. తెలిపాడు.తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం దర్భులమిట్టకండ్రిక గ్రామానికి చెందిన పీలా రవీంద్ర బాధలు వర్ణనాతీతం. రవీంద్ర అన్న హార్టెటాక్‌తో, వదిన కరోనాతో మరణించారు. వారి కూతురు దివ్యాంగురాలు ఇంత దయనీయ పరిస్థిలో ఉన్న తమపై కొంతమంది కక్ష కట్టారని రవీంద్ర వాపోయాడు. మరణించిన తల్లిదండ్రుల నుండి పాపకు వారసత్వంగా రావాల్సిన ఆస్తిని ఆన్‌లైన్‌లో ఇతరుల పేరు మీదకు మార్చారని.. దాన్ని సరిచేసి దివ్యాంగురాలైన 12 ఏళ్ల పాపకు న్యాయం చేయాలని రవీంద్ర కోరాడు.

కాకినాడ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శానిటరీ అటెండర్ కమ్ వాచ్‌మెన్‌గా పనిచేసిన తనకు మే 2021నుండి అక్టోబర్ 2021వరకు ఐదు నెలల 10 రోజుల జీతం ఆగిపోయిందని.. ఆగిపోయిన జీతం ఇప్పించి ఆదుకోవాలని తేటగుంట, రాజపూడిలకు చెందిన బాధితులు వేడుకున్నారు.

తాను కొనుగోలు చేసిన భూమిని తనకు తెలియకుండా ఫ్లాట్స్ పెట్టి అమ్ముకున్నారని.. ఈ మోసానికి పాల్పడిన పంటా సుబ్బారావు అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం దర్శి గ్రామానికి చెందిన శీలం బాలకృష్ణారెడ్డి కోరారు. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం కోడూరుపాడు శోభనాద్రిపురం, మంగలికుంట చెరువు ఆయకట్టు రైతులు విజ్ఞప్తి చేస్తూ ఇరిగేషన్ శాఖకు సంబంధించి మంగళికుంట చెరువును కొంతమంది ఆక్రమించుకుని వరి పామాయిల్ సాగుచేస్తున్నారని.. దీంతో చెరువుపై ఆధారపడి సాగుచేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దయచేసి చెరువులోని ఆక్రమణలుతొలగించాలని గ్రామానికి చెందిన పలువురు రైతులు కోరారు.

అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం గ్రామానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేస్తూ.. మండలంలోని కర్రివానిపాలెం గ్రామ పంచాయతీ లోని నక్కల చెరువులో ఆక్రమణలు తొలగించి రైతులను ఆదుకోవాలని అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

బాపట్ల జిల్లా పర్చూరు మండలం బొట్ల అగ్రహారం గ్రామానికి చెందిన కారంచేటి ఉమామహేశ్వర రావు విజ్ఞప్తి చేస్తూ.. గోరంట్ల రామానాయుడు అనే వ్యక్తి వైసీపీ నేతల అండదండలతో దేవస్థానం భూమిని ఆక్రమించి తన ఇంటిగోడను కూల్చేందుకు యత్నిస్తున్నాడని ఫిర్యాదు చేశాడు. తన గ్రామ సర్పంచ్ పోలీసులతో బెదిరిస్తున్నాడని తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.







## వాసిరెడ్డి ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు ఆరా



అమరావతి (చైతన్యరథం): సోషలిస్టు నాయకుడు, సమతా పార్టీ మాజీ అధ్యక్షుడు వాసిరెడ్డి కృష్ణారావు ఆరోగ్యం పరిస్థితిపై సీఎం చంద్రబాబునాయుడు ఆరా తీశారు. తీవ్ర అనారోగ్యంతో విజయవాడలోని ఆయుష్ ఆస్పత్రిలో కృష్ణారావు చికిత్స నిమిత్తం చేరిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కృష్ణారావు ఆరోగ్య పరిస్థితిని అధికారుల ద్వారా తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, అవసరమైన వైద్యసాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

# బాబు బావుండాలి..

- దేవదేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నా
- తిరుమలలో సమాచార మంత్రి కొలుసు

తిరుమల (చైతన్య రథం): శ్రీవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సేవలు కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో సాధ్యమైందని, ప్రభుత్వానికి ఆ దేవదేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని మంత్రి దర్శించుకున్నారు. ముందుగా ధ్వజ స్తంభానికి మొక్కులు చెల్లించుకుని శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మంత్రికి రంగనాయక మండపంనందు వేద పండితులు ఆశీర్వచనం పలికారు.

దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నానని, తిరుమలలో పరిస్థితులు పూర్తిగా మెరుగుపడ్డాయన్నారు. కొంతమంది భక్తులతో మాట్లాడినప్పుడు దర్శనం ఏర్పాట్లు, ప్రసాదం, అన్న ప్రసాదము, వసతి తదితర ఏర్పాట్లలో టీటీడీ మరియు కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలపట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో అన్నివిధాల వెనుకబడ్డ మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే ఏపీని అగ్రస్థానంలో నిలపడానికి నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి దేవదేవుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నట్టు చెప్పారు. అలాగే ప్రజలకు, అన్ని విధాలా సిరిసంపదలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు.



# డిసెంబరుకు లక్ష ఇళ్లు పూర్తి

- సీఎం చేతులమీదుగా లబ్దిదారులకు ఇంటి తాళాలు
- అర్హులైన ప్రతి పేదకూ ఇల్లు ఇవ్వాలన్నదే లక్ష్యం
- రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- ఉమ్మతి చిత్తూరు హౌసింగ్ శాఖను సమీక్షించిన మంత్రి



తిరుపతి (చైతన్య రథం): డిసెంబర్ 2024 నాటికి రాష్ట్రంలో లక్ష ఇల్లు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇంటి తాళం చెవులు అప్పచెప్పే బృహత్తర కార్యక్రమం ముఖ్యమంత్రి చేతుల మీదుగా చేపట్టనున్నట్టు గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. అర్హులైన ప్రతి పేదకూ ఇల్లు కల్పించాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలునందు ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల హౌసింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పీఎంఏవై-1 పథకంలో భాగంగా రెండు జిల్లాలకు మంజూరైన ఇళ్లు సుమారుగా 50శాతం పూర్తయ్యాయని, కొన్నిచోట్ల 70శాతం మేర పూర్తైనట్టు తెలిపారు. కొన్నిచోట్ల ఇసుక కొరత, వర్షం కారణంగా ఆలస్యం కావడంతో సకాలంలో గృహ నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో జరగలేదన్నారు. సదరు అంశంపై ఉమ్మడి చిత్తూరు జిల్లాలలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్ష జరిపామన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ హౌసింగ్ నిర్మాణాలకు లే ఔట్స్‌కు ఇసుకను ప్రాధాన్యతగా ఇవ్వాలని అధికారులను ఆదేశించామన్నారు. గృహనిర్మాణానికి సంబంధించిన ఇసుక అవసరాల కొరకు అందుబాటులోని ఇసుకను ట్రాన్స్‌పోర్టు చేసుకోమని సూచించామని, సదరు రవాణా చార్జీలను గృహ నిర్మాణశాఖ భరించేలా ఆదేశించామన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యేలు వారివారి సెగ్మెంట్లలో ఇళ్ల సమస్యలు, అవకతవకలు తనదృష్టికి తెచ్చారని, వాటినీ త్వరలో పరిష్కరిస్తామన్నారు. గృహ నిర్మాణాలలో లోపాలను ఉన్నతాధికారులకు పంపాలని ఆదేశించామని తెలిపారు. అదేవిధంగా కుప్పంలో ఇళ్ల నిర్మాణం జరిగాయి కానీ, దానికి కావలసిన విద్యుత్ సౌకర్యాన్ని రెస్కో ఏపీఎస్పీడిసిఎల్ సమన్వయంతో ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. అక్కడ నిర్మాణం జరిగిన ఇళ్ళకు విద్యుత్ కొరత లేకుండా కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించామన్నారు. అదేవిధంగా లేఔట్‌లలో మౌళికవసతుల ఏర్పాటు గురించి శాసన సభ్యులకు వారి నియోజకవర్గంలో వారికి మంజూరైన నరేగా నిధుల్లో నుండి కొంత నిధులను ఉపయోగించాలని కోరామన్నారు. కేంద్ర నిధులు జలజీవన్ మిషన్, అమృత్, నరేగా నిధుల నుండి కాలనీలలో మౌలిక సదుపాయాలు నిబంధనల మేరకు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించామన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కూడా హౌసింగ్‌పై ఎక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారని, ముఖ్యంగా ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా క్వాలిటీపరంగా రాజీలేకుండా త్వరితగతిన పనులు పూర్తిచేయాలని కలెక్టర్‌ల సమావేశంలో ఆదేశాలిచ్చారన్నారు. ఇంటి నిర్మాణంలో ఏమైనా సమస్యలుంటే హౌసింగ్ శాఖ పరిష్కరిస్తుందన్నారు. అదే విధంగా వినియోగదారుడు ఇళ్ల నిర్మాణం చేపట్టి హౌసింగ్ వారికి బిల్లులు సమర్పించిన వారంలోపల వాటి ఖాతాలో డబ్బులు జమ అవుతాయన్నారు. మార్చి 2025 నుండి పీఎంఏవై-2 కార్యక్రమం ప్రారంభం కానుందని తద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి ఇళ్లను మంజూరు చేసి ప్రతి పేద వారికి ఇళ్లను అందిస్తామని తెలిపారు. టిడ్కో గృహాల బాధితులను ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. గతంలో 2014-19కాలంలో నిర్మించిన టిడ్కో ఇల్లు 90శాతం పూర్తయిన వాటిని కూడా గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేసి లబ్ధిదారులను ఇబ్బందికి గురిచేశారని తద్వారా లబ్ధిదారులను నష్టపోయారని తెలిపారు. హౌసింగ్ కాలనీల్లో మౌలిక వసతులను కేంద్ర పథకాలు నరేగా, అమృత్, జలజీవన్ మిషన్ తదితర పథకాల అనుసంధానంతో చేపడుతున్నామన్నారు. బాధ్యతగా గృహాల నిర్మాణాలకు లక్ష్యం నిర్దేశించుకుని పూర్తిచేసేలా, లబ్ధిదారులను మోటివేట్ చేసి, సంబంధిత ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు సహకారంతో స్టేజి కన్వర్షన్ జరిగేలా చర్యలు చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. బిల్లుల చెల్లింపుకు నిధుల కొరతలేదని తెలుపుతూ, లబ్ధిదారులకు బిల్లులు నిధులున్నా చెల్లించకుండా నిర్లక్ష్య వైఖరి వహిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ హయంలో హౌసింగ్‌లో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతోందని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.

సోషల్ మీడియా సైకోల గురించి మాట్లాడుతూ.. జుగుప్సాకరంగా పోస్టులు పెట్టేవారిని వదిలిపెట్టేది లేదని, మహిళలు, చిన్నారులపై ఇష్టానుసారం పోస్టులు పెడితే కఠినంగా శిక్షిస్తామని మంత్రి హెచ్చరించారు. నాలుగు నెలల్లో ప్రజారంజకమైన పాలనను అందించామని, ప్రభుత్వాన్ని విమర్శించలేక కొందరు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

సమీక్షలో జెసి శుభం బన్సల్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, వెంకటగిరి ఎమ్మెల్యే కొరగొండ్ల రామకృష్ణ, పూతల పట్టు ఎమ్మెల్యే మురళి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్ జీవి ప్రసాద్, ఎస్ఈ నాగ భూషణం, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, చిత్తూరు ఉమ్మడి జిల్లా ఆర్డీఓలు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో అంతా అరాచకమే

- 2,04,414 నేరాలు, ఘోరాలు, అత్యాచారాలు..
- సోషల్ మీడియా సైకోలను వదిలేది లేదు
- వెనకున్న తాడేపల్లి తిమింగలాలపైనే చర్యలు
- మాజీ మంత్రి పీతల సుజాత ధ్వజం



అమరావతి (చైతన్య రథం): మహిళల వ్యక్తిత్వం హననం చేస్తూ వల్గర్ పోస్టులు పెట్టిన, పెడుతున్న జగన్ ముఠాని వదిలిపెట్టేదిలేదని మాజీమంత్రి, రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి చైర్‌పర్సన్ పీతల సుజాత హెచ్చరించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ వైసీపీ పాపాలపుట్ట బద్దలయిందన్నారు. ఒక్కొక్క పాము ఆ పుట్టలోంచి బయటికి వస్తోందన్నారు. చిన్న చేపల వెనుక ఉన్న పెద్ద తిమింగలాలపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్రా రవీంద్ర రెడ్డి అనే వ్యక్తి సోషల్ మీడియాలో చాలా అసభ్యకరమైన పోస్టులు పెట్టాడని ఇలాంటి సైకోలు ఇంకా చాలామంది ఉన్నారన్నారు. అతని వెనుక ఎవరున్నారో తెలియాలన్నారు. వర్రా రవీంద్రరెడ్డికి జీతం ఎక్కడినుంచి వచ్చేదో సమగ్ర వివరాలు సేకరిస్తామన్నారు. తప్పక విచారణ జరిపిస్తాం. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చున్న పెద్ద తిమింగలాలను వదిలిపెట్టేది లేదని పేర్కొన్నారు. జగన్ పాలనతో నేర ప్రవృత్తి పెరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలపై నేరాల సంఖ్య 25 శాతానికి తగ్గిందన్నారు. ఇకముందు నేరాల సంఖ్య తగ్గించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. వైసీపీ నాయకులకు కౌంట్‌డౌన్ మొదలైందని హెచ్చరించారు. వైసీపీ ఆగడాలు ఇక సాగవన్నారు. తప్పు చేసినవారు సప్త సముద్రాల వెనుక దాక్కున్నా సరే బయటికి తెస్తామన్నారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న నేరాలకు వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా వదిలిన గంజాయి, డ్రగ్స్ కారణం అన్నారు. ఈ పాపం వైసీపీదే. ఎవరైనా అసభ్యకర పోస్టులు పెడితే వారికి శిక్ష తప్పదన్నారు. వైసీపీ హయాంలో అన్యాయాలకు గురైనవారి కటుంబాలను ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. రాజమండ్రిలో పదహారేళ్ల దళిత మైనర్ బలికపై కొంతమంది నాలుగు రోజులపాటు అత్యాచారానికి పాల్పడి పోలీసు స్టేషన్ ఎదుట పడేసి వెళ్తే కేసులు నమోదు కాలేదన్నారు. వైసీపీ హయాంలో ఒకటి, రెండు అత్యాచారాలకే ఏదో జరిగిపోయినట్లు టీడీపీ వారు గగ్గోలు పెడుతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడడం విచారకరమన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో గంజాయి, కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా సరఫరా జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిని అరికట్టడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం చాలా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తన తల్లి, చెల్లిని దారుణంగా ట్రోల్ చేసినా స్పందించలేదన్నారు. వైసీపీ నాయకులు అసభ్యకరమైన పోస్టులు పెట్టి, మార్ఫింగ్ లు చేసి మహిళల్ని అనేక విధాలుగా అవమానించారన్నారు. మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశారన్నారు. వారినెవరినీ వదలిపెట్టేది లేదన్నారు. అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కఠిన చర్యలు తప్పవన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శాంతి భద్రతల వ్యవస్థను గాడిలో పెట్టి ముందుకు వెళ్తున్నారని వెల్లడించారు నేడు వైసీపీ నాయకులు మతిలేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. వైసీపీ హయాంలో మహిళలపై అనేక దారుణాలు, అత్యాచారాలు, నేరాలు, ఘోరాలు జరిగాయన్నారు. వైసీపీ నాయకులు భావ ప్రకటన స్వేచ్ఛ గురించి మట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. నోటికొచ్చింది మాట్లాడటం, నోటికొచ్చింది రాయటమే వైసీపీ భావప్రకటన స్వేచ్ఛ అనుకుంటోందన్నారు. వైసీపీ నాయకులు అనుకున్నది ఇతరులపై రుద్దడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఎనలేని సేవలందిస్తోందన్నారు. టీడీపీ నాయకులంతా సాంప్రదాయ కుటుంబాల నుంచి వచ్చినవారేన్నారు. టీడీపీలో ఉన్న నాయకులంతా విద్యావంతులే. ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో ఉన్నవారేన్నారు. అంతా పార్టీ విధి విధానాల ప్రకారం నడుచుకుంటామన్నారు. టీడీపీ నాయకుల గుణగణాల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదన్నారు. వైసీపీ నాయకులు ఐదేళ్లపాటు కాలకేయుల్లా ప్రవర్తించారని విమర్శించారు. మహిళల్ని ఇంతటి దారుణంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు చట్టాలను బలోపేతం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి, టీడీపీ మహిళలు రాష్ట్రంలోని మహిళలపై చాలా దారుణంగా సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టిన వారిని చట్టపరంగా శిక్షిస్తామని హెచ్చరించారు. జగన్ అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. సాక్ష్యాధారాలతో బయట పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ హయాంలో స్వాతంత్ర్య దినోత్సవం వేళ రమ్య అనే మహిళను దారుణంగా చంపేశారన్నారు. ఆది చీకటి రోజుగా నిలిచిందన్నారు. ఆమె దివ్యాంగురాలు అని కూడా చూడలేదున్నారు. మిస్బా అనే మైనార్టీ అమ్మాయిని ఆత్మహత్య చేసుకునేలా చేశారన్నారు. మైదుకూరులో ఓ బీసీ మహిళను అత్యాచారం చేసి చంపారన్నారు. అంతర్జాతీయ దినోత్సవం రోజున ఒక విదేశీ మహిళపై అత్యాచారం చేశారన్నారు. ఒంగోలులో ఓ దివ్యాంగురాలిని సజీవ దహనం చేశారు. రమ్య అనే మహిళను కత్తితో చంపారన్నారు. పల్నాడు జిల్లా శివాపురంలో ఓ ఎస్టీ మహిళని ట్రాక్టర్‌తో తొక్కించి చంపారు. ఇలా చెప్పుకుంటూ పోతే వైసీపీ హయాంలో జరిగిన నేరాలు ఘోరాలకు అంతు లేదన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు కట్టుబడి ఉందని మాజీ మంత్రి పీతల సుజాత పునరుద్ఘాటించారు.

# సోషల్ మీడియా ఉన్మాదులపై ఉక్కుపాదం

- హెూంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరిక
- అసభ్య పోస్టులు పెట్టేవారి భరతం పట్టండి
- మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించొద్దు
- గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- 25వేల కేజీల గంజాయిని పట్టుకున్న పోలీసులకు హెూంమంత్రి కితాబు
- నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అవసరం
- సోషల్ మీడియా సెల్ ఏర్పాటుకు అడుగులు
- ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌లు, కోర్టుల ఏర్పాటు
- బాధితులకు సత్వరన్యాయం
- సోషల్ మీడియాలో అశ్లీల పోస్టులతో పేట్రేగిపోతే అరెస్టులు తప్పవు
- బాధితులు, కుటుంబాలకు ధైర్యమిచ్చేలా కఠిన చర్యలకు హెూంమంత్రి ఆదేశం
- జిల్లాలలో ప్రజలను సీసీల పరిధిలోకి తెచ్చేలా డ్రైవ్ లు నిర్వహించాలి
- పోలీస్ ఉన్నతాధికారులతో హెూంమంత్రి అనిత సమీక్ష



అమరావతి, నవంబర్, 09బీ మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని హెూంమంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో హెూంమంత్రి అనిత అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత మాట్లాడుతూ అదృశ్య కేసులలో గాలింపు చర్యలపై వేగం పెంచి ఎటువంటి అఘాయిత్యం జరగముందే పట్టుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. ఇలాంటి కేసులలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌లు, కోర్టుల ద్వారా బాధితులకు త్వరగా న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఛార్జీషీట్లు వేయడం, నిందితుల అరెస్టులలో జాప్యం లేకుండా చేసి నేరాలను నియంత్రించడంపై శ్రద్ధ వహించాలన్నారు. ఇకపై చిన్నారులు, మహిళలకు సంబంధించిన సున్నితమైన కేసులలో ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇటీవల యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ బృందం అక్రమంగా రవాణా చేస్తున్న 25,251 కేజీల గంజాయిని పట్టుకోవడాన్ని ఈ సందర్భంగా హెూంమంత్రి ప్రశంసించారు. ఈ కేసులో 373 వాహనాలను స్వాధీనపరచుకోవడం, 2,237 మంది నిందితులను గుర్తించడంలో పోలీసులు చేసిన కృషిని మెచ్చుకున్నారు. ఒడిషా సహా రాష్ట్ర సరిహద్దుల్లో జరుగుతున్న గంజాయి అక్రమ రవాణాని అదుపు చేయడం కోసం టాస్క్ ఫోర్స్‌ని మరింత కట్టుదిట్టంగా తీర్చిదిద్దాలన్నారు. డ్రగ్స్ మూలాలున్న ప్రతి కేసుపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. పదే పదే గంజాయి రవాణాకు పాల్పడే వారికి ఒక గట్టి హెచ్చరికలా చర్యలుండాలన్నారు.

సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలని హెూంమంత్రి అనిత పోలీస్ ఉన్నతాధికారులకు మార్గనిర్దేశం చేశారు. అసభ్య పదజాలం, మహిళలు చెప్పుకోవడానికి కూడా వీలుపడని అశ్లీల పోస్టులతో పేట్రేగిపోతున్నకొందరిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు ఆమె వెల్లడించారు. ఇంకా కొంతమందికి నోటీసులు ఇచ్చినట్లు హెూంమంత్రి స్పష్టం చేశారు. ప్రత్యేక పోలీస్ చట్టాలను ప్రయోగించి ఇకపై సోషల్ మీడియాలో ఉన్మాదుల్లా వ్యవహరించే వారికి సందేశమిచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. సోషల్ మీడియా వేదికగా పేట్రేగిపోతున్న చీడపురుగుల్లా వ్యవహరించేవారికి బుద్ధిచెప్పేలా కూటమి ప్రభుత్వం చట్టాన్ని తీసుకురావడం దిశగా చిత్తశుద్ధితో ముందుకెళుతోందన్నారు. డీజీపీ కార్యాలయం సహా ప్రతి జిల్లాలో సోషల్ మీడియా సెల్ లను ఏర్పాటు చేసి బాధితులకు అందగా ఉండేలా చర్యల దిశగా అడుగులు వేస్తామన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, హెూంమంత్రిని ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో న్యాయం చేయాలని కోరే బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరిష్కరించాలన్నారు.

ప్రజల ఆశలకు అనుగుణంగా పని చేయడంలో పోలీసులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని హెూంమంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ఎన్నో ఇబ్బందులు, కష్టాలతో న్యాయం చేస్తారని పోలీసుల దగ్గరకు వచ్చే బాధితులకు స్వాంతన కలిగే విధంగా ఎప్పటికప్పుడు చర్యలుండాలని ఆమె పేర్కొన్నారు. అన్ని జిల్లాలలో సీసీ కెమెరాలకు సంబంధించి డ్రైవ్ చేపట్టాలన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా అన్ని ప్రాంతాలను సీసీ కెమెరాల పరిధిలోకి తేవడానికి చర్యలు చేపట్టాలన్నారు.

హెూంమంత్రి ఆదేశాల ప్రకారం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిబద్ధతతో వ్యవహరించనున్నట్లు డీజీపీ ద్వారకా తిరుమల రావు వెల్లడించారు. దర్యాప్తు జరుగుతున్న కేసులు సహా కీలక, సున్నితమైన కేసులలో వేగం, జవాబుదారీ తనంతో ముందుకెళతామన్నారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు, అదృశ్యమైన కేసుల ఛేదన దిశగా మరింత శ్రద్ధ పెడతామన్నారు. జిల్లాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం, ప్రజలను వాటి పరిధిలో నిఘా పెట్టి నేరాల నియంత్రణలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు.సమీక్ష సమావేశంలో డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇంటెలిజెన్స్ ఏడీజీ లడ్హా, సీఐడీ ఏడీజీ రవిశంకర్, యాంటీ నార్కోటిక్ చీఫ్ ఆకే రవికృష్ణ,లా అండ్ ఆర్డర్ ఐజీ శ్రీకాంత్ సహా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు.

---

# సహనానికి సిగ్గొచ్చింది సర్కారుకు చిర్రెత్తింది

- వైసీపీ అకృత్యాలపై రగిలిన కూటమి
- కఠిన చర్యలకు కార్యాచరణ
- ఉన్మాదుల ఘాతుకాలకు చరమ గీతం

అధికారంలోకి వస్తూనే అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించి కార్యాచరణలో తలమునకలైన కూటమి సర్కారుకు వైసీపీ ప్రతినిధులు, ఆ పార్టీ అనుబంధ సామాజిక మాధ్యమాల్లో ఆకతాయిల ఉన్మాద చర్యలు చిర్రెత్తిస్తున్నట్లు కనిపిస్తోంది. పరిస్థితిని సమీక్షించుకుని రంగంలోకి దిగక తప్పని పరిస్థితి దాపురించింది. అందుకు దారితీసిన కారణాలు బలంగానే కనిపిస్తున్నాయి. మహిళల శీల హననం చేస్తూ వల్గర్ పోస్టులు పెడుతున్న జగన్ ముఠాను అరెస్ట్ చేయక ఇంకేం చేయాలని ప్రశ్నిస్తున్నారు. ఆడబిడ్డలపై అత్యాచారాలు, దాడులకు జగన్‌రెడ్డి గంజాయే కారణమని పసిగట్టిన తరువాత అరకట్టడానికి మూలాలను వెతుక్కుని కూకటి వేళ్లతో పెకిలించే చర్యలు చేపట్టక తప్పని పరిస్థితి. ప్రజలు, ప్రతిపక్షాలపై నాడు 6 వేలకు పైగా అక్రమ కేసులు, 2,500పైగా హత్యలతో జగన్‌రెడ్డి సాగించిన టెర్రరిస్టు పాలన గుర్తు చేసుకుని తాము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా చూస్తే పరిస్థితి మరింత దిగజారుతోంది. హెూంమంత్రి అనితపై వల్గర్ పోస్టులు పెట్టారు. ఈ నేపథ్యంలో గతంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకుని రగిలి పోతున్నారు. అంతకు ముందు ముఖ్యమంత్రి సతీమణి భువనమ్మపై అసెంబ్లీలో నిందలు వేయించి రాక్షసానందం పొందిన జగన్ పాలనలో ప్రతి 8గంటలకు ఒక రేప్,ప్రతి గంటకు ఇద్దరు మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. జగన్ పాలనతో పోలిస్తే కూటమి ప్రభుత్వంలో మహిళలపై నేరాలు 25% తగ్గాయని క్రైమ్ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.

తాడేపల్లి ప్యాలెస్ పక్కనే దళిత యువతిపై గ్యాంగ్ రేప్ జరిగితే పరామర్శించని జగన్-నేరస్థుడు వెంకట రెడ్డిని అరెస్ట్ చేయలేదు.

తాను ప్రాతినిధ్యం వహిసున్న పులివెందుల్లో దళిత మహిళ నాగమ్మను హత్యాచారం చేస్తే పరామర్శించని జగన్ పరామర్శకు వెళ్లిన అనితపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించారు.

పలమనేరులో మిస్బా ఆత్మహత్యకు కారణమైన వైసీపీ నేతపై చర్యలు లేవు ఇలా అత్యాచారాలకు గురైన కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోని జగన్ ప్రభుత్వం - నేరస్థులకు మాత్రం బాసటగా నిలిచారు.

ప్రభుత్వం మారింది. సమాజ వ్యతిరేక శక్తులపై చర్యలు మొదలయ్యాయి. అత్యాచార నేరస్థుల్నికూటమి ప్రభుత్వం వేగంగా అరెస్ట్ చేస్తోంది. చంద్రబాబు ప్రభుత్వం అత్యాచార బాధితులకు ఎన్నడూ లేని విధంగా వెంటనే నేరుగా రూ.10 లక్షల ఆర్థిక సాయం చేసింది.

మహిళలపై, చిన్నారులపై అఘాయిత్యాల పాపం జగన్‌రెడ్డిదే. గడిచిన ఐదేళ్లూ జగన్ పెంచి పోషించిన గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యం వల్లే ఆడబిడ్డలకు ఈ దుస్థితి ఏర్పడింది. మహిళా భద్రతను పూర్తిగా విస్మరించి నేరస్థులకు అండగా నిలిచాడు. యథా లీడర్ తథా క్యాడర్ అన్నట్టు జగన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకున్న వైసీపీ కాలకేయులు మహిళలపై దారుణాలకు ఒడిగట్టారు. రాష్ట్రాన్ని అత్యాచారాలకు కేరాఫ్‌గా మార్చేసిన జగన్‌రెడ్డి నేడు ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాడు. ఉచ్ఛ నీచాలు లేకుండా మహిళలపై సోషల్ మీడియా వేదికగా రాయలేని భాషలో పోస్టులు పెడుతున్న వైసీపీ కాలకేయులను పెంచి పోషిస్తున్న జగన్మోహన్ రెడ్డికి మహిళలపై మాట్లాడే నైతిక హక్కు లేదు. ఆర్థిక నేరగాళ్ల నుంచి ఆకురౌడీల వరకూ రాజకీయ పునరావాసం కల్పించి రాష్ట్రాన్ని అత్యాచారాంధ్రగా మార్చి నేడు ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు.

నీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఆడబిడ్డలపై 2 లక్షలకు పైగా అత్యాచారాలు, హత్యలు, లైంగిక దాడులు జరిగితే ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు. దేశ వ్యాప్తంగా మహిళలపై జరిగిన నేరాల్లో 3 వంతు ఏపీ లోనే జరిగాయి. ప్రతి 8 గంటలకు ఒక రేప్, ప్రతి గంటకు ఇద్దరు మహిళలపై దాడులు, ప్రతి 3 గంటలకు దళితులపై దాడి, 10 గంటలకు ఒక హత్య జరిగింది. వీటిపై సమాధానం చెప్పలేని జగన్ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారనే విమ్మలు ఎదుర్కొంటున్నాడు. తల్లి, చెల్లిళ్లపై కూడా సోషల్ మీడియాలో రోత పోస్టులు పెట్టించాడు. పిన్నమ్మ తాళి తెంచిన వాడికి రక్షణ కల్పించాడు. తన అన్న పాలనలో తమకు రక్షణ లేదని చెల్లెళ్లు సునీత, షర్మిల వేడుకునే పరిస్థితి వచ్చిందంటే జగన్‌రెడ్డికి మహిళలు, మహిళా భద్రత పట్ల ఎంతటి చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు. పైకి నా అక్కచెల్లెళ్లు అని కల్లబొల్లి మాటలు చెబుతూ నాశిరకం మద్యంతో 30వేల మంది ప్రాణాలు బలితీసుకున్నాడు. మహిళల మాంగల్యాలు తెంచాడు. అన్న ఎన్టీఆర్ కూతురిని అసెంబ్లీ సాక్షిగా అసభ్యంగా మాట్లాడి యావత్ మహిళా జాతిని అవమానించిన కొడాలి నాని, వల్లభనేని వంశీలపై కనీసం చర్యలు తీసుకోక పోగా వాళ్ల బూతులు వింటూ జగన్‌రెడ్డి రాక్షసానందం పొందాడు. తన టెర్రరిస్ట్ పాలనను ప్రశ్నించిన ప్రజలు, ప్రతిపక్షాలపై 6 వేలకు పైగా అక్రమ కేసులు పెట్టాడు. 2,500 మందిని పొట్టనపెట్టుకున్నాడు. అమరావతి రైతులపై 2,526 అక్రమ కేసులు పెట్టి 270మందిని బలితీసుకున్నాడు.

### మహిళా భద్రతకు కూటమి ప్రభుత్వం చర్యలు:

ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేరాలు అదుపులోకి వచ్చాయి. జగన్ హయాంలో మహిళలపై జరిగిన నేరాలతో పోలిస్తే నేడు 10% కూడా జరడం లేదు. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలపై నేరాలు గణనీయంగా(24.8%) తగ్గాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. చంద్రబాబు గారి నాయకత్వంలో మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. గంజాయి ,డ్రగ్స్ పై సిట్ వేసి ఉక్కుపాదంతో చర్యలు తీసుకుంటున్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నిందితులను వెంటనే శిక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు బాధితులకు ప్రభుత్వం అండగా నిలబడుతోంది.

మహిళా భద్రతకే తొలి ప్రాధాన్యం:

ఇటీవల తిరుపతిలో మూడేళ్ల చిన్నారి హత్యాచార ఘటనలో నిందితుణ్ణి గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేశాం. బాధిత కుటుంబాన్ని హెూంమంత్రి స్వయంగా పరామర్శించి రూ. 10 లక్షలు ఆర్థిక సాయం అందించారు.

- అనకాపల్లి జిల్లాలో బాలిక హత్య ఘటనలో నిందితుణ్ణి పట్టుకోవడానికి 20 ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేయడంతో శిక్షిస్తారనే భయంతో నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడు.

- చీరాలలో యువతిపై అత్యాచారం, హత్య ఘటనపై చంద్రబాబు గారు డీజీపీతో స్వయంగా మాట్లాడటమే కాకుండా హెూంమంత్రిని చీరాల పంపించారు. 48 గంటల్లో నిందితులను అరెస్ట్ చేశారు.

- పుంగనూరులో మృతి చెందిన అస్సియా ను వెతకడం కోసం 12 పోలీస్ బృందాలు, రెండు డాగ్ స్క్వాడ్ బృందాలు నాలుగు రోజుల పాటు గాలించాయి. ముగ్గురు నిందితులని అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో హెూమ్ మంత్రితో కూడిన ముగ్గురు మంత్రుల బృందం బాధిత కుటుంబాన్ని పరామర్శించింది. ముఖ్యమంత్రి స్వయంగా పాప తండ్రితో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు.

- సత్య సాయి జిల్లాలో జరిగిన అత్తా, కోడళ్ల అత్యాచార ఘటనలో ఆరుగురు నిందితుల అరెస్ట్ జరిగింది.

- బద్వేల్‌లో ఇంటర్ విద్యార్థిని హత్య ఘటనలో నిందితుడు విగ్నేష్ ని 24 గంటల్లోనే అరెస్ట్ చేయడం జరిగింది.

- ముఖ్యమంత్రి చంద్రబాబు గారు మహిళా భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఘటనలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి నిర్దేశిత సమయంలోనే నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడానికి ఆదేశాలిస్తున్నారు.

చైతన్యరథం

# ఏపీకి మూడురోజులు వానలు

- అల్పపీడన ప్రభావం...



అమరావతి (చైతన్య రథం): నైరుతి బంగాళాఖాతంలో ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో రానున్న 36 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 2 రోజుల్లో పశ్చిమ దిశగా తమిళనాడు, శ్రీలంక తీరాల మీదుగా ఈ ఆవర్తనం కొనసాతుందని పేర్కొంది. దీని ప్రభావంతో 12 నుంచి 14 వరకు ఏపీలోని రాయలసీమ, దక్షిణకోస్తా జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు వర్షాలు, మిగతా ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

# 11న కేబినెట్ ప్రత్యేక భేటీ



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 11న రాష్ట్ర కేబినెట్ ప్రత్యేకంగా భేటీకానుంది. 11న ఉదయం 9 గంటలకు అసెంబ్లీ ప్రాంగణంలోని సీఎం చాంబర్‌లోనే కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించనుంది. కేబినెట్ ఆమోదించిన అనంతరం శాసనసభలో రాష్ట్ర బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే బడ్జెట్‌కు సంబంధించిన ప్రతిపాదనలు, అంశాలను రాష్ట్ర గవర్నర్‌కు మంత్రి పయ్యావుల వివరించారు.

# ఇండస్ట్రియల్ హబ్‌గా బందరు

ఎంఎస్‌ఎంఈల వర్క్‌షాప్‌లో మంత్రి కొల్లు రవీంద్ర - ఆశయం గొప్పదైతే.. గెలుపు సాధ్యమేనని పిలుపు



మచిలీపట్నం (చైతన్య రథం): ఆశయం సరైనదైతే.. విజయం మన ముందు తల వంచుతుందనేందుకు అనేక ఉదాహరణ లున్నాయని, పారిశ్రామిక రంగంలోకి అడుగుపెట్టాలనుకున్న ఔత్సాహికులు అదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఉన్న పారిశ్రామికవేత్తలంతా చిన్నగా మొదలైన వారేనని, మనలో ఉండాల్సింది కేవలం పట్టుదల, అవగాహన, ఓపికగా కష్టపడటమేనన్నారు. మచిలీపట్నంలో శని వారం నిర్వహించిన ఉద్యమ్ రిజిస్ట్రేషన్స్ వర్క్‌షాప్‌లో మంత్రి మాట్లాడుతూ.. మచిలీ పట్నం ఒకప్పుడు పడవల తయారీకి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిందని గుర్తు చేస్తూ.. కాలాను గుణంగా వచ్చిన మార్పులతో అనేకానేక చేతి వృత్తులు దెబ్బతిన్నాయన్నారు. అయితే -ప్రస్తుత కాలానుగుణంగా వచ్చిన మార్పులను అందిపుచ్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామిక విధానాల్లో మార్పులను చైనా అందిపుచ్చుకుని ప్రపంచంలోని ప్రతి ఇంట్లో కూడా చైనా వస్తువు ఉండేలా వ్యవస్థ ఎదిగిందని వివరిస్తూ.. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ కూడా అదేస్థాయి ఆలోచనలతో ముందుకు వెళు తున్నారన్నారు. ప్రతి ఇంట్లో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం ద్వారా మాత్రమే దేశాభివృద్ధి సాధ్యమని భావించారని, ప్రభుత్వాల నుండి అందే ఆర్థిక సాయాన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు వినియోగించుకోవాలన్నారు. బందరు పోర్టును 2025నాటికి పూర్తి చేస్తామన్నారు. తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పుష్కలంగా రాబోతున్నాయని వివరించారు. కాలువల్లోంచి తీసిన గుర్రపు డెక్కతో అనేకానేక గృహోపకరణాలు తయారు చేస్తున్నారని, త్వరలోనే మచిలీపట్నంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి స్వయం ఉపాధి యూనిట్లకు అందగా నిలుస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 100 ఎకరాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలోనే మచిలీపట్నంలో 100 ఎకరాలు సేకరించి ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పీఎంఈజీపీ కింద 50 శాతం వరకు సబ్సిడీలు అందుకునే అవకాశం ఉంటుందని వివరిస్తూ.. ఇక్కడకు వచ్చిన వారిలో 10 మంది పారిశ్రామికవేత్తలుగా ఎదిగినా ఆ సంతృప్తి తనకు చాలన్నారు. బందరు నియోజకవర్గంలో తొలి ఏడాది 50 కొత్త పరిశ్రమలు ఏర్పాటు కావాలన్నదే లక్ష్యమని, ఇతర దేశాల్లో కూడా వ్యాపారం చేసుకోవడానికి వీలుగా ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. మన ప్రాంతంలో గోల్డ్ కవరింగ్ వర్క్‌పై మాత్రమే ఎక్కువమంది ఆధారపడుతున్నారని, కానీ, నూతన పద్ధతుల్ని కూడా మనం అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. జ్యువెలరీ పార్కు నిర్మాణానికి శ్రీకారం చుడితే దాన్ని గత పాలకులు నిలిపివేశారంటూ.. త్వరలోనే దాన్ని పూర్తిచేసి చూపిస్తామన్నారు. ఎలక్ట్రానిక్స్ పాలసీ ద్వారా అందే సబ్సిడీలను కూడా మన నియోజకవర్గ ప్రజలు అందిపుచ్చుకోవాలని, ప్రభుత్వ పాలసీలతో అందే లబ్ధిని ప్రతి ఇంటికి తెలిసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం చంద్రబాబు ప్రకటించిన పి-4 పాలసీతో కొత్త కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తామని, మహిళా పారిశ్రామిక వేత్తలు కూడా పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరిస్తూ.. ఈ వర్క్‌షాపు కేవలం ప్రారంభం మాత్రమే.. త్వరలోనే ప్రతి రోజూ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. విజయవంతమైన పారిశ్రామికవేత్తలను దేశంలో పలు ప్రాంతాల్లోని విధానాలు పరిశీలించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఇప్పటి వరకు వస్త్ర వ్యాపారంలో రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ కీలకంగా ఉన్నాయంటూ.. ఆయా రంగాల్లో మన డ్వాక్రా సంఘాల్లోని ప్రతినిధులు ఎందుకు ఎదగకూడదో ఆలోచించాలన్నారు. పోర్టు వస్తున్న నేపథ్యంలో ఇంజనీరింగ్ వర్క్‌షాపుల ఏర్పాటుపైనా దృష్టి పెట్టాలని అంటూ.. బందరును కేరాఫ్ ఇండస్ట్రియల్ పార్క్ అనేలా మార్చి చూపిస్తానని హామీ ఇస్తున్నట్లు కొల్లు రవీంద్ర ప్రకటించారు.





# ప్రతి పనికీ డ్రోన్ సాక్ష్యం!

- పూడిక తీతలను డ్రోన్‌లతో చిత్రీకరించాలి
- రెండు రోజుల్లో టెండర్లు పూర్తిచేసి పనులు
- నెల్లూరు ఇరిగేషన్ సమీక్షలో మంత్రి నారాయణ
- రైతుల సమస్యకు 24 గంటల్లోనే పరిష్కారం



నెల్లూరు (చైతన్య రథం): ఇరిగేషన్ కాల్వల్లో పూడికతీత పనులను డ్రోన్ కెమెరాతో చిత్రీకరించాలని సంబంధిత అధికారులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. శనివారం నెల్లూరు కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలసి ఇరిగేషన్, విద్యుత్ శాఖలపై నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇరిగేషన్ కాలువల్లో పూడికతీత పనులకు ఇప్పటికే రూ.50 కోట్ల నిధులు మంజూరయ్యాయని, రెండు రోజుల్లో టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభిస్తామన్నారు. పనులు ప్రారంభించే ముందే డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరణ చేయవలసిందిగాను, ఆదేవిధంగా పనులు పూర్తయ్యాక మరల డ్రోన్ కెమెరాతో చిత్రీకరించాలని సూచించారు. ఈవిధంగా అనవసర ఆరోపణలకు తావు లేకుండా పని చేస్తామన్నారు. అలాగే తమ ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా పనిచేస్తున్నదనటానికి డ్రోన్స్ కెమెరాలను వినియోగించడమే నిదర్శనమన్నారు. భవిష్యత్తులో అన్ని పనులకు డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తే నాణ్యత పెరుగుతుందని ముఖ్యమంత్రి తరచూ చెబుతారన్నారు.

**24 గంటల్లోనే సమస్యకు పరిష్కారం**

నిన్నటి ఐఏబి సమావేశంలో రైతులు, రైతు సంఘాల నాయకులు రైతులకు విద్యుత్తు 7 గంటలు మాత్రమే అందిస్తున్నారని, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలను పరిశీలించిన మంత్రి నారాయణ జిల్లా కలెక్టర్‌తో కలసి ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమావేశమై కూలంకషంగా చర్చించారు. సమస్య పరిష్కారం కోసం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తోను, సెక్రటరీ విజయానంద్‌తోను సమావేశం నుండే ఫోన్ ద్వారా విపులీకరించారు. వెనువెంటనే రేపటినుండి రైతులకు 9 గంటల విద్యుత్తుకు, అలాగే 200 ట్రాన్స్‌ఫార్మర్లు జిల్లాకి కేటాయించుటకు మంత్రి రవికుమార్ ఆదేశించారు. సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్ఈ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ సాండ్ పాలసీపై ప్రత్యేక శ్రద్ధ

- ఉచిత ఇసుకపై బిల్డర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు
- ఇచ్చిన మాటని తప్పకుండా అమలు చేస్తోన్న సీఎం
- రాష్ట్ర పురపాలక మంత్రి పొంగూరు నారాయణ

అమరావతి (చైతన్యరథం): ఫ్రీ సాండ్ పాలసీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని... అందుకే బిల్డర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు భగత్‌సింగ్ కాలనీ, దీనదయాళ్‌నగర్ లోని ఇసుక రీచ్‌లను అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఉచిత ఇసుక విధానం పంపిణీ ఎలా జరుగుతుందోనని అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎటువంటి చిన్నపొరపాట్లు లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఫ్రీ సాండ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని.. దీంతో బిల్డర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయినా సరే... ఇచ్చిన మాట నెరవేరుస్తున్న ఘనత చంద్రబాబుదేనన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు కూడా లేవని.. అవి ఉంటేనే ప్రభుత్వానికి ట్యాక్స్ వస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ఇవేమి జరగలేదని విమర్శించారు. సుదీర్ఘ అనుభవం కలిగిన సీఎం చంద్రబాబు... ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో వన్ బై వన్ అము చేస్తూ వస్తున్నారన్నారు. ఉచిత ఇసుక పాలసీలో మరో రెండు రూపాయలు తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ట్రాక్టర్ ఇసుక రూ. 900లకి వచ్చేవిధంధంగా అన్నీ విధాలా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏదైతే చెప్పిందో నూటికి నూరుపాళ్లుచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి పెరిగే వరకు ప్రజలందరూ కాస్త ఓపికగా ఉండాలని కోరారు. ఆర్థిక పరిస్థితి పెరిగితే... ఆటోమెటిక్‌గా రాష్ట్రం బాగుపడడంతోపాటు ప్రజలకి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఇతర రాష్ట్రాలకి మన ఇసుక పోయేందుకు లేదని ఇప్పటికే సీఎం చంద్రబాబు ఆదేశించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డితోపాటు, మామిడాల మధు, ముప్పాళ్ల విజేతరెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# వైసీపీని భూస్థాపితం చేయాలి అప్పడే రాష్ట్ర ప్రజలకు ఉపశమనం

*టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్*



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీని భూస్థాపితం చేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రజలు, అన్ని వర్గాల వారి వ్యతిరేకతను గమనించి ఎమ్మెల్సీ ఎన్నికల బరి నుండి జగన్ రెడ్డి తప్పుకున్నాడన్నారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు డిగ్రీ చదవని వ్యక్తుల పేర్లను కూడా ఓటర్లుగా చేర్చి, ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారన్నారు. అయినప్పటికీ రాయలసీమలో జరిగిన రెండు, ఉత్తరాంధ్రలో జరిగిన ఒకటి కలిపి మూడు ఎన్నికల్లోనూ జరిగిన పరాభవం గుర్తు వచ్చి తోక ముడిచాడన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నాశనం చేశాడన్నారు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశాడని విమర్శించారు.

వైసీపీ ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు పెంచి పోషించిన ఆ పార్టీ సోషల్ మీడియా మూకలు బరితెగించి ప్రవర్తించాయన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోం మంత్రి దళిత మహిళ అయిన అనిత కుటుంబ సభ్యులపై వైసీపీ సోషల్ మీడియా మూకలు చేస్తున్న దుష్ప్రచారం చూసి రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. చివరికి తన తల్లిని, చెల్లిని అశ్లీల పోస్టులు పెట్టి వేధించినా జగన్‌కు చీమకుట్టినట్టైనా లేదన్నారు. జగన్ చెల్లి తన తండ్రి రాజశేఖర్ రెడ్డికి పుట్టలేదని నీ భార్య భారతి పిఏ వర్రారవీందర్ రెడ్డి పెట్టిన పోస్టులపై ఎటువంటి స్పందన లేకుండా, పొందిన వికృత ఆనందం చూసి రాష్ట్ర ప్రజముక్కున వేలేసుకుంటున్నారన్నారు. జగన్ రెడ్డికి అవినీతి సంపాదన మీద ఉన్న ప్రేమ, తల్లి, చెల్లి మీద లేదన్నారు.

నిన్న జగన్ రెడ్డి మీడియాలో మాట్లాడిన మాటలు జగన్‌లోని ఫ్రస్ట్రేషన్‌ను తెలియజేస్తుంది అన్నారు. సాక్షాత్తు రాష్ట్ర డిజిపిని, పోలీసు వ్యవస్థని బెదిరింపు ధోరణిలో మాట్లాడడంలో జగన్ రెడ్డి అహంభావం తారస్థాయికి చేరిందన్నారు. గతంలో జగన్ చేసిన పనికిమాలిన పనులకు రాష్ట్ర ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసి, ప్రతిపక్ష హోదా లేకుండా తీర్పు ఇచ్చారన్నారు. దీనితో ప్రజలకు మొహం చూపించడానికి భయపడి అసెంబ్లీకి రాను అని తోక ముడిచాడన్నారు.

వైసీపీ సోషల్ మీడియా మూకలకు కాలం చెల్లిందన్నారు. ఏ కలుగులో దాక్కున్నా వెతికి పట్టుకొని చట్టప్రకారం శిక్షించడానికి రంగం సిద్ధం అయిందని హెచ్చరించారు. వైసీపీ సోషల్ మీడియా మూకలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రవర్తించాలన్నారు.

# పోలీసు అధికారులను బెదిరించడం జగన్ దుర్మార్గపు చర్య

- సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు
- ఆకతాయిలను వదిలేది లేదు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదని వారిని జైలుకు పంపడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ హెచ్చరించారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ, హోం మంత్రి అనితలపై అసభ్యకరంగా కించపరిచే విధంగా పోస్టులను పెట్టిన వారిని పై చర్య తీసుకుంటే తప్పేంటని వైసీపీ నేతలను ఆయన ప్రశ్నించారు గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడిచిందని విమర్శించారు. జగన్ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తెలుగుదేశం ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలతోనే కాలం వెళ్లబుచ్చాడన్నారు. మానవహక్కులకు ఉల్లంఘించిన జగన్ ఇప్పుడు మానవ హక్కుల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఆయన విమర్శించారు. వ్యవహార ధోరణితో జగన్ క్రిమినల్ మనస్తత్వం బయట పడిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర డీజీపీనే జగన్ బెదిరించాలని చూశారన్నారు. పోలీస్ అధికారులను బెదిరించి రాష్ట్రాన్ని రావణ కాష్టంగా చేయాలని జగన్ చూస్తున్నాడని ఆయన విమర్శించారు సోషల్ మీడియాలో అసభ్యకరమై పోస్టులు పెట్టిన వారిని అరెస్టు చేస్తే తప్పేంటి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓడిపోతామనే భయంతోనే వైసీపీ ఎన్నికలను బహిష్కరిస్తామనటం వారి పలాయన వాదానికి అద్దం పడుతోందన్నారు.

# అంకితభావానికి అధినేతల గుర్తింపు

*- విఎంఆర్‌డీఏ చైర్మన్ మానం వెంకట ప్రణవ్ గోపాల్*



నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ అధినేత, నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి ధన్యవాదాలు. తన రాజకీయ జీవితంలో అనుక్షణం సహాయ సహకారాలు అందించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

- ప్రణవ్ గోపాల్

అమరావతి (చైతన్యరథం): విశాఖ మహానగర అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మానం వెంకట ప్రణవ్ గోపాల్ నియమితులయ్యారు. చిన్నతనం నుంచి అన్నింటా చురుకుదనంతో పెరిగిన ప్రణవ్ పాఠశాల స్థాయి నుంచి ఇటు విద్యలో రాణిస్తూ, పాఠశాల స్థాయిలో నాయకత్వ లక్షణాలు అలవరచుకున్నారు. 2010లో సమైక్యాంధ్ర ఉద్యమంలో విద్యార్థి ఐకాస రాష్ట్ర అధ్యక్షుడిగా రాష్ట్రవ్యాప్తంగా వర్సిటీల్లో సమావేశాలు నిర్వహించి, విలువలు కలిగిన విద్యార్థి సంఘ నాయకుడుగా గుర్తింపు పొందారు. టీఎన్ఎస్ఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, విశాఖ జిల్లా అధ్యక్షుడిగా విద్యార్థులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. తెదేపా జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఆహోదాలో రాష్ట్రవ్యాప్తంగా టీఎన్ఎస్ఎఫ్‌ను బలోపేతానికి కృషి చేశారు. జీవో 77 రద్దును కోరుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిని విజయవంతం చేయడంతో తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పది రోజుల పాటు జైలు శిక్ష అనుభవించారు.

కరోనా సమయంలో పది, ఇంటర్మీడియట్ పరీక్షల వాయిదా కోసం నారా లోకేష్ మార్గదర్శకంలో చేసిన ఉద్యమం విజయవంతమైంది. ఎయిడెడ్ వ్యవస్థను రద్దు చేయాలని వైకాపా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తూ విద్యార్థులకు అండగా నిలిచారు. నారా లోకేష్‌తో మాట్లాడించి పది విద్యార్థుల్లో మనో బలాన్ని పెంపొందించారు. సంక్షేమ వసతిగృహాల బాట పేరిట ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహించి, వసతిగృహ విద్యార్థులకు అండగా నిలిచారు. నిరుద్యోగులు, విద్యార్థులు సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను నిర్వహించారు. విశాఖలోని రుషికొండ, పలు భూవివాదాలకు స్పందించి అధికారపార్టీకి ఎదురు నిలిచారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లలో చైతన్యం కలిగించడంలో కీలకంగా వ్యవహరించారు. తిరుపతి, నెల్లూరు, రంపచోడవరం ప్రాంతాల్లో వరదలు వచ్చిన సమయంలో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఆయా ప్రాంతాల్లో విస్తుత సేవా కార్యక్రమాలను నిర్వహించారు. బెస్ట్ ఎవైలబుల్ స్కూలు విధానాన్ని రద్దు చేయటం పట్ల వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించారు. మొదటిసారిగా ఓటు హక్కు పొందిన విద్యార్థులు, యువతను చైతన్యం పరచారు. యువత, విద్యార్థి లోకానికి నేనున్నానంటూ తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో విద్యార్థి, యువత సమావేశాలను నిర్వహించారు. జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ విశాఖలో 72 గంటల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు, యువతలో చైతన్యం కోసం కార్యక్రమాలను నిర్వహించారు. గత 21 సంవత్సరాలుగా (ఇందులో 15 సంవత్సరాలు ప్రతిపక్షంలో) వివిధ స్థాయిలలో పని చేస్తూ పార్టీ బలోపేతానికి నిరంతర కృషి చేశారు.

"యువగళం" పాదయాత్రలో రూట్ మ్యాప్ కో-ఆర్డినేటర్ గా యాత్ర దిగ్విజయం కావడానికి వంతు కృషి చేశారు. ప్రణవ్ సేవలను పార్టీ గుర్తించింది. తనకు పదవి ఇచ్చి ఆశీర్వదించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, యువనేత లోకేశ్‌కు ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# బుచ్చిరెడ్డి పాళెం మార్కెట్ కాంప్లెక్స్ అభివృద్ధికి శ్రీకారం

- ప్రభుత్వ స్థలాలు ప్రజావసరాల వినియోగిస్తాం
- ఆదాయంతో పాటు స్థానికులకు ఉపాధి
- బుచ్చి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





కొవూరు చైతన్యరథం: బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో పెరిగిన జనాభా అవసరాల నేపథ్యంలో ప్రస్తుతం వున్న పాత మార్కెట్ ను విస్తరించాల్సిన అవసరం వుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. బుచ్చి పట్టణంలోని మార్కెట్ ను సందర్శించిన ఆమె స్థానిక పరిస్థితులపై వ్యాపారులతో మాట్లాడారు. మార్కెట్‌కు సమీపంలో కబ్జా దారుల నుంచి మున్సిపాలిటీ స్వాధీనం చేసుకున్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడితే స్థానికులకు ఉపాధితో పాటు మున్సిపాలిటికి ఆదాయం సమకూర్చు కోవచ్చాన్నారు. బుచ్చి పట్టణంలో వివిధ చోట్ల నిరుపయోగంగా మున్సిపల్ పంచాయతీ స్థలాలను ఆమె పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా ఉండాలంటే ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రాకతో స్థానికులు పూల మాలలు వేసి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని బుచ్చి పట్టణ టిడిపి నాయకులకు సూచించారు. పార్టీ విధి విధానాలతో పాటు టిడిపి సభ్యత్వం తీసుకుంటే లభించే ప్రయోజనాలు ప్రజలకు వివరించాలని ఆమె స్థానిక నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ వైస్ పర్సన్ మోర్ల సుప్రజ, మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, మండల టిడిపి అర్బన్, రూరల్ అధ్యక్షులు ఎం వి శేషయ్య, హరికృష్ణ, బుచ్చి టిడిపి ఇంచార్జ్ అనీష్ రెడ్డి, టిడిపి నాయకులు పుట్ట సుబ్రహ్మణ్యం నాయుడు, బెజవాడ వంశీకృష్ణారెడ్డి బుచ్చి పట్టణానికి చెందిన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# 11 నుండి 16 వరకు ప్రజావేదికలో అందుబాటులో ఉండే మంత్రులు, నాయకుల వివరాలు..

*- టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రజల నుండి వినతుల స్వీకరణ*



అమరావతి చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో "ప్రజా వేదిక" కార్యక్రమం జరుగుతుంది. ది.11.11.2024 సోమవారం నుండి జరిగే ప్రజావేదిక కార్యక్రమంలో మంత్రులు, పార్టీ నాయకులు పాల్గొంటారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటారు. ప్రజల వద్ద నుండి వారు అర్జీలు స్వీకరిస్తారు.

**ప్రజా వేదిక వివరాలు:**

**11.11.2024:** మాజీ మంత్రి కేఎస్ జవహర్, AP MARKFED చైర్మన్ కర్రోతు బంగ్రరాజు పాల్గొంటారు.

**12.11.2024** : APTDC చైర్మన్ నూకసాని బాలాజీ, AP LIDCAP చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు పాల్గొంటారు.

**13.11.2024** : టీడీపీ పార్లమెంట్ పార్టీ ప్రెసిడెంట్ నెట్టం రఘురామ్, SAAP చైర్మన్ అనిమిని రావినాయుడు పాల్గొంటారు.

**14.11.2024** : APIIC చైర్మన్ మంతెన రామరాజు కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి పాల్గొంటారు.

**15.11.2024** : APSRTC చైర్మన్ కొనకళ్ళ నారాయణ, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం పాల్గొంటారు.

**16.11.2024:** వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, APCOGFL చైర్మన్ గండి బాబ్జి పాల్గొంటారు.

ఇన్‌ఛార్జ్‌లను మార్చడం కాదు..

# బుద్ధి మార్చుకో జగన్ రెడ్డీ

**అసెంబ్లీకి రావాల్సిన బాధ్యత వైసీపీ నేతలకు ఉందన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): నియోజకవర్గ సమన్వయ బాధ్యతల నుంచి నాయకుల్ని మార్చడం కాదని ముందు జగన్ రెడ్డి తన బుద్ధి మార్చుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు. జగన్‌రెడ్డి మాటలు విని వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోతే వారి రాజకీయ జీవితాన్ని ప్రజలే సమాధి చేస్తారని మాధవి హెచ్చరించారు. ఈ మేరకు శనివారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ గత ఎన్నికల ముందు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు స్థానచలనం కల్పించి ప్రజలను మభ్యపెట్టాలన్న ఆలోచనలకు రాష్ట్ర ప్రజలు చెక్ పెట్టారని, అవినీతి వైసీపీ ఎమ్మెల్యేలను ఇంటికి పరిమితం చేసారన్న విషయయాన్ని జగన్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ మార్పుపై మాధవి స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వం అండ చూసుకొని, ఇష్టానుసారం దోచుకుతిని, ప్రజలపై దౌర్జన్యాలకు పాల్పడి డబ్బుతో గెలిచేయవచ్చు పక్క నియోజకవర్గంలో మన అవినీతి దౌర్జన్యాలు తెలియవు అనే అవివేకంతో పోటీ చేసిన ఎమ్మెల్యేలకు ప్రజలు ఇచ్చిన తీర్పుతో తత్వం బోధపడిందని, తమకు వైసీపీలో రాజకీయ జీవితం ఉండదన్న ఆలోచనకు వైసీపీ నేతలు వచ్చారని, పార్టీని వీడేందుకు సిద్ధమైన వారిని కాపాడుకోవటం కోసమే కొంతమందిని తిరిగి పూర్వపు స్థానాలకు పంపిస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి ముందు తన ఆలోచన విధానాలు మార్చుకోవాలని, తమను గెలిపించిన ప్రజల కోసం అసెంబ్లీకి జగన్‌రెడ్డి ఎమ్మెల్యేలు రావాలన్న బాధ్యత కూడా లేకుండా ప్రవర్తిస్తున్నారని, జగన్‌రెడ్డిని నమ్ముకొని ఇలా వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోతే ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో సామాన్య కార్యకర్త మొదలు... మంత్రుల వరకు ఇష్టానుసారంగా నోరుపారేసుకొని సోషల్ మీడియా వేదికగా అత్యంత జుగుప్సాకరమైన రాతలతో పోస్టుల పెట్టిన వారికి మద్దతుగా వైసీపీ నేతలు నేడు గుంటూరు ఎస్పీని కలవడం చూస్తుంటే నిస్సిగ్గు రాజకీయాలు చేయడం వైసీపీకే చెల్లిందన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లాలో డ్రాగన్ బోట్ గేమ్ (వాటర్ స్పోర్ట్స్) నిర్వహణకు చంద్రగిరి నియోజకవర్గం.. రామచంద్రపురం మండలంలోని రాయలచెరువు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా శాప్ చైర్మన్ రవి నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్ పాల్గొన్నారు.

# యార్లగడ్డకు ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

**- అమెరికా పర్యటించిన ముగించుకుని ఏపీకి వచ్చిన గన్నవరం ఎమ్మెల్యే**



గన్నవరం (చైతన్యరథం): అమెరికా పర్యటన ముగించుకుని ఏపీకి విచ్చేసిన గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ యనమద్ది పుల్లయ్యచౌదరి, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ తదితరులు పూలమొక్కను అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... గత శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6 తోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దశ దిశ నిర్దేశంతో రాష్ట్ర విద్య, ఐ.టీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో గన్నవరం నియోజకవర్గంలో ప్రత్యేకంగా సూపర్-6 పథకాలలో భాగంగా మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్కు పునరుద్ధరణ, బ్రహ్మలింగయ్య చెరువును రిజర్వాయరుగా మార్చి గోదావరి జలాలను తీసుకురావటం, పోలవరం కుడికాలువ 133 కి.మీ వద్ద బందారుగూడెం నుంచి ఏలూరు కాలువకు అనుసంధానం చేసి 60 వేల ఎకరాలకు గోదావరి జలాలు తీసుకురావటం, రామవరప్పాడు దగ్గర కాలువలపై వంతెనలు, నియోజకవర్గంలో 15,000 మందికి ఇళ్ళ స్థలాలు తదితర పథకాలను ప్రకటించి ఇప్పటికే మల్లవల్లి పారిశ్రామికవాడలో అశోక్ లేల్యాండ్ కంపెనీని తీసుకురావటానికి విశేషంగా కృషిచేసి తిరిగి ప్రారంభించటానికి సిద్ధం చేశారని గన్నవరంలో ఐ.టీ సంస్థల నిర్మాణం యార్లగడ్డ నాయకత్వంలో జరగటం ఖాయమని అన్నారు. మిగిలిన సూపర్-6 పథకాలను కూడా ఒక ప్రణాళిక ప్రకారం అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా డల్లాస్ పర్యటనలో కూడా వివిధ పట్టణాలలో ఐ.టీ సంస్థల అధిపతులతో మాట్లాడి గన్నవరానికి ఐ.టీ సంస్థలు తీసుకురావటానికి విశేషంగా కృషిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ లు గుండపనేని శ్రీనివాసరావు, బొర్రా అశోక్ కుమార్, కృష్ణాజిల్లా తెలుగురైతు సంఘం ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

**- శ్రేణులకు పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు**



పల్నాడు (చైతన్యరథం): పార్టీ సభ్యత్వ నమోదును పల్నాడు జిల్లా వ్యాప్తంగా వేగవంతం చేయాలని, రాష్ట్రంలోనే జిల్లా నమోదులో ముందు వరసలో ఉండాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ సూచించారు. శనివారం జిల్లాలోని అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్న నందమూరి తారక రామారావు 40 సంవత్సరాల క్రితం తెలుగు వారి ఆత్మగౌరవం కాపాడేందుకు దేశ, విదేశాలలో తెలుగువారికి సముచిత స్థానం కల్పించేందుకు స్థాపించిన పార్టీ టీడీపీ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అన్ని వర్గాల ప్రజల కలయికగా ప్రజల పార్టీగా తెలుగుదేశం ప్రజల గుండెల్లో గూడు కట్టుకుందని అన్నారు. ఎన్టీఆర్ అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీని ముందుకు తీసుకు వెళుతూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారని, ఇప్పటికి 70 లక్షల సభ్యత్వంతో తెలుగుదేశం పార్టీ ఏ దేశంలో లేని విధంగా ప్రాంతీయ పార్టీ బలంగా క్యాడర్ పార్టీగా కార్యకర్తల పార్టీగా బలమైన పార్టీగా ఎదిగిందన్నారు. ప్రతి కార్యకర్త చెల్లించిన రుసుము మొత్తం తిరిగి కార్యకర్తలకు లబ్ది చేకూరే విధంగా మన యువ నేత నారా లోకేష్ సరికొత్తగా ఆలోచించి ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టారని, చనిపోయిన ప్రతి ఒక్కరికి గతంలో రెండు లక్షల భీమా చెల్లించేవారని, దాన్ని ఇప్పుడు రూ.5 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు తక్షణ సహాయం కూడా అందిస్తున్నారని, ప్రతి రెండేళ్లకు ఒకసారి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని కోరారు. గత ఐదేళ్ల పాలన ప్రజా వ్యతిరేకంగా సాగిందని, అందుకనే ప్రజలు ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసి... కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. కూటమి నేతలు నిర్లక్ష్యం వహించకుండా నిత్యం ప్రజల మధ్యకు వెళుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా ప్రతి క్రియాశీలక సభ్యుడికి ప్రమాద బీమాను వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, రాష్ట్ర నాయకులు ఎం.ధారు నాయక్, నల్లపాటి రాము, తాత జయప్రకాష్ నారాయణ,దాసరి ఉషారాణి, కళ్ళం రాజశేఖర్‌రెడ్డి, వేల్పుల సింహాద్రి యాదవ్, వాగోతు సారయ్య, కడియాల వెంకటేశ్వరరావు, పల్లెపు నాగేశ్వరావు, గొట్టిపాటి జనార్ధన్ బాబు, కొట్టా కిరణ్ , దాసరి ఉదయ్ శ్రీ,కనుమూరి లక్ష్మి, కోసూరి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# రూ.100 సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా

**- సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి**

**- శ్రేణులకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపు**



పుట్టపర్తి (చైతన్యరథం) : దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేనివిధంగా టీడీపీలో క్రియాశీలక కార్యకర్తలకు ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో శనివారం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంపై మాజీ మంత్రి పల్లె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ... పుట్టపర్తి నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ టీడీపీ సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. పల్లె సింధూర గెలుపు వెనక ప్రతి కార్యకర్తల కష్టం ఉందన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలే తనకు ఆస్తి, పాస్తులని, టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు. సభ్యత్వం రికార్డు స్థాయిలో నమోదుచేసి పుట్టపర్తి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, రూ.100తో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందని పల్లె తెలిపారు. నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. టీడీపీ సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్న తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పుట్టపర్తి బుక్కపట్నం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని టీడీపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంత గొప్ప పదవి వస్తుందని ఊహించలేదు

**- నామినేటెడ్ పోస్టుల్లో తనకు ప్రాధాన్యత కల్పించడంపై దేగల ప్రభాకర్ హర్షం**

**- ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించడం అభినందనీయం**

**- చంద్రబాబు, లోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు**



గుంటూరు (చైతన్యరథం): పార్టీ కోసం కష్టపడి అంకితభావంతో పనిచేసేవారికి తగిన ప్రాధాన్యత, సముచిత స్థానం దక్కుతుందనటానికి నామినేటెడ్ పోస్టుల భర్తీనే నిదర్శనమని తెలుగుదేశంపార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ అన్నారు. ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా తనను నియమించినందుకు టీడీపీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ నాయకురాలు పురందేశ్వరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శనివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ... అధిష్టానానికి నమ్మకంతో పనిచేస్తే ఎవరికైనా సరే తనలాగే ఊహించని పరిణామంతో పదవులు రావచ్చునని, సర్పంచ్ స్థాయి నుంచి ఈ స్థాయికి చేరుకుంటానని అసలు ఊహించలేదన్నారు. నాకు పదవి వస్తుందని ఊహించలేదని, టీవీలో చూసి నేనే ఆశ్చర్య పోయానన్నారు. చంద్రబాబునాయుడుని నమ్ముకుని పార్టీ కోసం పనిచేస్తే ప్రతి ఒక్క నాయకుడికి న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ కష్ట కాలంలో అండగా ఉండి ప్రజల్లో మమేకమై పనిచేస్తారో వారిని పార్టీ ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటుందన్నారు. నేను ఊహించని విధంగా నాకు పదవి ఇచ్చినందుకు పార్టీకి రుణపడి ఉంటానని అన్నారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలతో మమేకమవుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నాకు ఇంత గొప్ప అవకాశం కల్పిస్తారని ఊహించలేదని, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరికి కలుపుకొని అందరితో కలిసి పనిచేస్తానని అన్నారు. ఈ పదవి దక్కడం కోసం ప్రత్యేకంగా, పరోక్షంగా కృషి చేసిన ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులకు, జనసేన, బీజేపీ నాయకులకు ప్రతి ఒక్కకరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అందరం కలిసి కట్టుగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామన్నారు.

